మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 204 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## దిల్లీకి సీఎం రేవంత్

- ఖర్గేను పరామర్శించనున్న ముఖ్యమంత్రి
- అనంతరం అగ్రనేతలతో సమావేశం



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీకి బయల్దేరారు. ఇటీవల జమ్ముకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గేను మంగళవారం ఆయన పరామర్శించనున్నారు. ఆ తర్వాత దిల్లీలోని పార్టీ ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన తదితర అంశాలపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో, ఈ నిర్ణయం తీసుకోవడం వెనక ఉన్న కారణాలను ఆయన అధిష్ఠానానికి వివరించే అవకాశముంది.

## వన్ నేషన్ పేరుతో ప్రజాస్వామ్యం ఖూనీ

రాజ్యాంగాన్ని విధ్వంసం చేసే కుట్రలో మోడీ

సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపణ



వార్తా 2లో..



## 55 రోజుల్లోనే...

### డిఎస్‌సి ఫలితాలు విడుదల

-డీఎస్సీ ఫలితాలు విడుదల
- 9న నియమాక పత్రాలు అందిస్తాం
- 9న డీఎస్సీ నియామక పత్రాలు
- 55 రోజుల్లోనే ఫలితాలు వెల్లడించాం
- డిఎస్సీ ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (ప్రజా మంటలు): అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సచివాలయంలో డీఎస్సీ పరీక్షల ఫలితాలను సిఎం రేవంత్ విడుదల చేసారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని తెలిపారు. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు.డీఎస్సీ 2024 ఫలితాలను విడుదల చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు పరిస్థితులు ఖాళీలు చూసుకొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ అనేది నిరంతరం సాగేదని అన్నారు. ఇప్పుడు డీఎస్సీ ప్రక్రియ నియామక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇందులో ఉన్న మిగిలిపోయే ఖాళీలు, కొత్తగా ఏర్పడే ఖాళీలు తెప్పించు కొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటా మన్నారు. కచ్చితంగా ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగాలు నియామకాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వంలో ఉన్న

## మూసీ రివర్ ఫ్రంట్ ప్రత్యేక ప్రాజెక్టు

- నది సుందరీకరణతో హైడ్రాకు సంబంధం లేదు
- నిర్వాసితులను మేం తరలించడం లేదు
- మార్కింగ్ కూడా మేం చేపట్టడం లేదు
- కమీషనర్ రంగనాథ్ వెల్లడి



హైదరాబాద్, (ప్రజా మంటలు): మూసీ సుందరీకరణపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. నదికి ఇరువైపులా సర్వేలతో హైడ్రాకు సంబంధం లేదన్నారు. మూసీ నది పరిధిలో నివసిస్తున్న వారిని హైడ్రా తరలించడం లేదని, నదిలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టడం లేదన్నారు. నదీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని, మూసీ సుందరీకరణ అనేది ప్రత్యేక ప్రాజెక్టని చెప్పారు. దానిని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చేపడుతోందని వెల్లడించారు. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఇటీవల జరుగుతున్న కొన్ని ఆందోళనలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరణ ఇచ్చారు. నదీ పరివాహక ప్రాంతంలో నివాసితుల భద్రత, పునరావాసం, కూల్చివేతలకు సంబంధించిన వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో, కమిషనర్ కొన్ని ముఖ్యమైన వివరాలను వెల్లడించారు. మూసీ నదికి ఇరువైపులా జరుగుతున్న సర్వేలు హైడ్రాకు సంబంధించినవి కాదని స్పష్టంగా అవగాహన చేయాలని కోరారు. ఈ సర్వేలు హైడ్రా చట్టం లేదా ప్రాజెక్టుకు సంబంధించినవి కాదని తెలిపారు. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను హైడ్రా తరలించడం లేదని ఆయన స్పష్టం చేశారు. నివాసితులపై జరుగుతున్న ఇబ్బందులు తప్పనిసరిగా నివారించబడాలని హైడ్రా సంస్థ భావిస్తోందన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఎలాంటి ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని ఆయన తెలిపారు. ఇది నివాసితుల కష్టాలను, అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చేయబడిన నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మిగతా 2లో..

## వ్యక్తిగతంగా అవమానిస్తే సహించం

- ఆవేదన వ్యక్తం చేసిన మంత్రి కొండా సురేఖ
- భారాస నేతల ట్రోలింగ్‌పై మండిపాటు



వార్తా 2లో..

## బీఆర్ఎస్ హాయంలోనే మూసీ ఆక్రమణలు

- నిర్వాసితులకు స్థిరనివాసం కల్పిస్తాం
- మంత్రి సీతక్క హామీ
- కాళేశ్వరం అవినీతి గురించి దేశమంతా తెలుసని వ్యాఖ్య
- తప్పులు కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ ఆరోపణలని మండిపాటు

వార్తా 2లో..

## పక్కాగా డిజిటల్ కార్డులు

- వద్దంటే ఫోటోలు తీయొద్దు
- 3నుంచి క్షేత్రస్థాయి పరిశీలన
- అధికారులో సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్, (ప్రజా మంటలు): కుటుంబ డిజిటల్ కార్డుల పంపిణీ సమయంలో కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే కుటుంబం ఫొటో తీయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం గుర్తించిన కుటుంబాన్ని నిర్ధరించాలన్నారు. కుటుంబ డిజిటల్ కార్డులపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. డిజిటల్ కార్డుల కోసం సేకరించే వివరాలను అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబరు 3 నుంచి 7 వరకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలు, 238 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలి. కొత్త సభ్యులకు జత చేసి, చనిపోయిన వారిని తొలగించాలి. పైలెట్ ప్రాజెక్టులో ఎదురైన వివరాలతో నివేదిక తయారు చేయాలి. కుటుంబ సభ్యుల వివరాల మిగతా 2లో..

### పొలిట్రిక్స్

ఎన్నికల వేళ హర్యానాలో
గోల్డ్ స్పాట్ రాజకీయాలు,
ఇరు పార్టీల మధ్య
తగ్గఫర్ ఎత్తుగడలు !

ఏడు గారంటీలతో
కాంగ్రెస్ అవే ఆశలు ,
తిరిగి అధికారం తమదే
అంటూ కమలం హుషారు !

- న్యాలకంటి నారాయణ
9346200066




## హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం

- శని,ఆదివారాల్లోనే కూల్చివేతల మతలబు ఏంటని ప్రశ్న
- కూల్చివేతలకు ముందు ఓనర్లకు సమయం ఇవ్వరా
- చట్టప్రకారం నడుచుకోక పోతే హైడ్రాపైనే స్టే విధిస్తామని హెచ్చరిక
- వచ్చేనెల 15 వరకు విచారణ వాయిదా



హైదరాబాద్, (ప్రజా మంటలు): హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలపై పలువురు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై సోమవారం విచారణ జరిగింది. విచారణకు హైడ్రా కమిషనర్ రంగానథ్ వర్చువల్‌గా, అమీన్‌పూర్ తహసీల్దార్ కోర్టులో హాజరై వివరణ ఇచ్చారు. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత ఎందుకు కూల్చివేతలు చేపడుతున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం మీరు ఎందుకు పని చేయాలని ప్రశ్నించింది. సెలవుల్లో ఎందుకు నోటీసులు ఇచ్చి, అత్యవసరంగా కూల్చివేస్తున్నారని అడిగింది. శని, ఆదివారాల్లో కూల్చివేయొద్దని గతంలో కోర్టు తీర్పులున్నాయని గుర్తు చేసింది. కోర్టు తీర్పుల విషయం కూడా తెలియదా అని తహసీల్దార్‌ను ప్రశ్నించింది. గతంలో మీరు కూల్చివేసిన కేసుపై స్టే విధించిన విషయం తెలియదా? అని అడిగింది. చట్టప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తహసీల్దార్‌ను హెచ్చరించింది. రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు చెప్పినంత మాత్రాన అక్రమంగా ముందుకు వెళ్లొద్దు. ఇల్లు కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా? ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురి చేస్తారా? అని ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించింది. కూల్చివేతకు యంత్రాలు, సిబ్బందిని మిగతా 2లో..

### ప్రజా నాడి







## దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలి

- శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని ఎలా గుర్తించారు?
- లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆధారాలు ఉన్నాయా ?
- వివరాలు తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారు?
- ప్రస్తుత పరిస్తితుల్లో సిట్ దర్యాప్తుపై అనుమానాలున్నాయి
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ నెయ్యిని లడ్డూలో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి




# 55 రోజుల్లోనే...

## డిఎస్‌సి ఫలితాలు విడుదల

ఏ ఉద్యోగం కూడా ఖాళీ లేకుండా భర్తీ చేస్తామని అన్నారు. త్వరలోనే గ్రూప్ 1 రిజల్ట్స్ కూడా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది కానీ అక్కడ కనీస వసతులు కల్పించడంలో పూర్తి ఫెయిల్ అయిందన్నారు. పిట్టగూళ్లలో, పౌల్ట్రీ ఫామ్‌లో పేదల పిల్లలను వదిలేశారని ఆరోపించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్ ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ఇరవై నుంచి ఇరవై ఐదు ఎకరాలల్లో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ మైనార్టీ విద్యార్థులను ఒకే చోట విద్యను అందించబోతున్నామని తెలిపారు. యూనివర్శిటీ స్థాయిలో ఈ రెసిడెన్సియల్ స్కూల్స్ ఉంటాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద ముందుగా కొడంగల్, మధిరలో ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే పనులు కూడా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరించారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857 టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య మీద పెట్టేది ఖర్చు కాదని తెలిపారు. పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే 30వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గురుకులాల గురించి కేసీఆర్ చెప్పారని..కానీ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వంద నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి గ్రెటెడ్ స్కూల్స్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ టీచర్ల పదోన్నతులు, బదిలీలు ఎందుకు చేయలేదని నిలదీశారు. దీని వల్ల టీచర్లలో నిరాశ ఏర్పడిందని చెప్పారు. 36వేల మంది టీచర్ల బదిలీలను ఎలాంటి విమర్శలు లేకుండా తాము పూర్తి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని.. దాని వల్ల కొంత సమస్యలు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

## పక్కాగా డిజిటల్ కార్డులు

మార్పులు చేర్పుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేక, పలువురు అధికారులు పాల్గొన్నారు.

### మూసీ రివర్ ఫ్రంట్ ప్రత్యేక ప్రాజెక్టు

ద్వారా నిర్వహిస్తున్నదని, ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా నదీ పరివాహక ప్రాంతాన్ని అందంగా మార్చడం, పర్యావరణ సురక్షణపై దృష్టి సారించడం ద్వారా స్థానిక ప్రజలకు ప్రయోజనాలు అందించడం లక్ష్యంగా ఉందన్నారు. ఈ ప్రకటనలు, వాస్తవాలను స్పష్టం చేసేందుకు, ప్రజల భద్రతా ఆశలపై హైడ్రా సంస్థ కట్టుబడినట్టు తెలియజేయడానికి ఒక ప్రయత్నమన్నారు. ప్రజలు భద్రత కోసం కృషి చేయాలని, వాటిని మరింత నిశ్చితంగా, సహాయకరంగా చూడాలని కమిషనర్ కోరారు. ప్రజల, హైడ్రా సంస్థ మధ్య అనుబంధాన్ని మెరుగుపరచడం, స్థానిక అభివృద్ధికి దోహదం చేయడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని.. ఆయన సూచించారు.

## హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం

కోరడంతో సమకూర్చామని బదులివ్వగా..



చార్మినార్ కూల్చివేతకు తహసీల్దార్ యంత్రాలు, సిబ్బంది అడిగితే ఇస్తారా? అని హైకోర్టు ప్రశ్నించింది. హైడ్రా ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. ఖాళీ చేయనంత మాత్రాన అత్యవసరంగా కూల్చాల్సిన అవసరం ఏముంది?పొలిటికల్ బాస్‌లను సంతృప్తిపరిచేందుకు, పై అధికారులను మెప్పించేందుకు చట్టవిరుద్ధంగా పని చేయొద్దు. చనిపోయే వ్యక్తిని కూడా చివరి కోరిక అడుగుతారు కదా? ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా? అధికారులు చట్టవ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికెళ్తారు.. జాగ్రత్త అంటూ హెచ్చరించింది. మూసీపై కూడా 20 లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచాం. జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయి. మిగతావి పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టి పెట్టారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉంది. కానీ దాని గురించి ఏమాత్రం పట్టించుకోవట్లేదు. మాదాపూర్‌లో ప్రయాణం ఎంత సమయం పడుతుందో తెలుసు కదా? నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవోపై స్టే ఇవ్వాల్సి వస్తుంది. సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తేనే సామాన్యులు ఇళ్లు నిర్మిస్తున్నారు. స్థానిక సంస్థ అనుమతి ఇస్తేనే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తోంది. ఆదివారం కూల్చివేతలు వద్దని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఉంది. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా? హైడ్రా ఏర్పాటు అభినందనీయం.. పనితీరే అభ్యంతరకరం. అమీన్‌పూర్ తహసీల్దార్, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికరం. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదు. ఎఫ్టీఎల్ నిర్ధరించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారని హైకోర్టు ప్రశ్నించింది. విచారణను అక్టోబర్ 15కు వాయిదా వేసింది. అప్పటివరకు యథాతథ స్థితి కొనసాగించాలని హైడ్రా, అమీన్‌పూర్ తహసీల్దార్‌ను ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయాలని చెప్పింది. ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తారా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా అంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు న్యాయమూర్తి ప్రశ్నించారు. అమీన్‌పూర్‌పైనే మాట్లాడాలని, కావూరిహిల్స్ గురించి అడగలేదంటూ కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని.. జంప్ చేయొద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విజ్ఞప్తి మేరకు చర్యలు తీసుకున్నామన్నా రంగనాథ్ వివరణపై అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మార్వో అడిగితే గుడ్డిగా చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఎమ్మార్వో అడిగితే చార్మినార్, హైకోర్టును కూడా కూల్చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందన్నారు. కూల్చివేతలు తప్ప వేరే పాలసి లేదని, ఇది ప్రజల అభిప్రాయమన్నారు. ఈ సందర్భంగా కోర్టులను ఎంతో గౌరవిస్తున్నామని న్యాయమూర్తికి రంగనాథ్ తెలిపారు. మూసీపై కూడా 20 లంచ్‌మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయని న్యాయమూర్తి వెల్లడించారు. ప్రభుత్వ వ్యవస్థల మధ్య సమన్వయం లేదని చెప్పారు. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచామన్నారు. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా అన్నారు. హైడ్రా ఏర్పాటు అభినందనీయమేనని, పనితీరే అభ్యంతరకమన్నారు. అమీన్‌పూర్ ఎమ్మార్వో, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికమరని చెప్పారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారన్నారు. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదన్నారు.

# దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలి



వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది. ఈ మేరకు తిరుమల లడ్డూ వివాదంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి నట్లు ఆరోపణలు నేపథ్యంలో ఈ అంశంలో నిజం నిగ్గూ తేల్చాలంటూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిపింది. తత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డీడీబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘోర అపచారం జరిగిన నేపథ్యంలో శ్రీవారి ఆలయంలో శాంతి హోమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించింది. అలాగే సంప్రోక్షణ కార్యక్రమాన్ని సైతం చేపట్టింది. అందులోభాగంగా ఆనంద నిలయంతో పాటు తిరుమల మాఢవీధుల్లో సైతం సంప్రోక్షణ నిర్వహించింది. మరోవైపు తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు ఐజీ సర్వ శ్రేష్టి త్రిపాఠి నేతృత్వంలో సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో శనివారం సిట్ బృందం తిరుమల చేరుకుని.. తన దర్యాప్తును ప్రారంభించింది.

# వన్ నేషన్ పేరుతో ప్రజాస్వామ్యం ఖూనీ

### రాజ్యాంగాన్ని విధ్వంసం చేసే కుట్రలో మోడీ

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపణ

హైదరాబాద్, (ప్రజా మంటలు):

వన్ నేషన్ పేరిట హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ విమర్శలు చేశారు. వన్‌నేషన్ పేరుతో హక్కులను కాలరాస్తు ఆర్డినెన్సు లు తీసుకొచ్చే ఆలోచనలను కేంద్రం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. అదే జరిగితే ప్రజాస్వామ్యం ఉండదని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నాలు తీవ్రంగా చేస్తోందని ఆరోపించారు. ఈ విషయంపై దేశవ్యాప్తంగా పోరాటానికి సిద్ధమవుతామని వార్నింగ్ ఇచ్చారు. నేపాల్‌లో అధిక వర్షాల ప్రభావం బీహార్ మీద పడిందని చెప్పారు. దాన్ని పరిశీలించడానికి కేంద్ర పార్టీ బృందం వెళ్తోందని తెలిపారు. అక్కడ ఎలాంటి సహాయచర్యలు చేపట్టాలనే దానిపై సమావేశంలో చర్చించిన తర్వాత ప్రకటిస్తామని అన్నారు.. హైడ్రాపై నారాయణ షాకింగ్ కామెంట్స్ చేశారు. హైడ్రా చాలా హడావుడి చేస్తోందన్నారు. వికారాబాద్‌లో ఫిరంగి నాలానీ ప్రక్షాళన చేయాలని గతంలో వికారాబాద్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు ర్యాలీ చేపట్టామని గుర్తుచేశారు. చెరువులు, కుంటలు ఉంటే భూ గర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లు, అక్రమ నిర్మాణాలు కూల్చితే పెద్దగా సమస్యే లేదని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలోని నిర్వాసితులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించి మూసీ ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు.. కొంతమంది అడ్డు పడుతారు.. సమస్య ఉంది కాబట్టి వ్యతిరేకిస్తారని అన్నారు.




నిర్వాసితులను కొత్త ఇళ్లలోకి తరలించిన తర్వాత కూల్చాలని సూచించారు. పేదలకు ప్రత్యామ్నాయాలు చూపకుండా కూల్చోద్దని కోరారు. ఫిరంగి నాలాను ప్రక్షాళన చేయాలని అన్నారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లు అక్రమంగా ఉంటే కూల్చాల్సిందేనని అన్నారు. పేదలకు అన్యాయం చేయొద్దని తెలిపారు. భారత దేశంలో మౌలిక సదుపాయాల కొసం విపరీతంగా ఖర్చు చేస్తున్నారని చెప్పారు. హైవేలకు , ఎక్స్‌ప్రెస్ హైవే లు నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. అయితే... ఎక్స్‌ప్రెస్ హైవేలో సైడ్స్‌లో చాలా హైట్‌లో గోడలు కడుతున్నారని వివరించారు. రైతుల భూములు చుట్టూ ఉంటాయని... వారు ఎక్కడ నుంచి నడవాలని ప్రశ్నించారు. తాత్కాలిక ఉపశమనం కోసం అక్కడక్కడ గ్యాప్ ఇస్తున్నారని చెప్పారు. కానీ తమ డిమాండ్ మొత్తం దేశవ్యాప్తంగా ఎక్స్ ప్రెస్ వేలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలనేదే ప్రధాన డిమాండ్ అని తెలిపారు. సర్వీస్ రోడ్‌లో ఉండాల్సిందేనని చెప్పారు. అభివృద్ధి జరగాలి.. అంటే... అదాని అభివృద్ధి కాదని.. అందుకే కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి లేఖ రాశామని తెలిపారు. రైతులకు అన్యాయం చేస్తే... తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని సీపీఐ నారాయణహెచ్చరించారు.

# బీఆర్ఎస్ హాయంలోనే మూసీ ఆక్రమణలు

- నిర్వాసితులకు స్థిరనివాసం కల్పిస్తాం - మంత్రి సీతక్క హామీ
- కాళేశ్వరం అవినీతి గురించి దేశమంతా తెలుసని వ్యాఖ్య
- తప్పులు కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ ఆరోపణలని మండిపాటు

హైదరాబాద్, (ప్రజా మంటలు):



కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో భారాస చేసిన అవినీతి దేశమంతా తెలుసని మంత్రి సీతక్క పేర్కొన్నారు. భారాస పాలనలో జరిగిన తప్పిదాలను కనుమరుగు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. గత పదేళ్లలో మూసీ పరివాహకంలో ఎన్నో అక్రమ కట్టడాలు వెలిశాయన్నారు. కొందరు చెరువుల మధ్యలో భవనాలను నిర్మించారన్నారు. మూసీ పరివాహకంలో ఎక్కువగా నేతల భవనాలే ఉన్నాయని, వాటిని పేదలకు అ÷-దదెకు ఇచ్చారని విమర్శించారు. మూసీలో ఆక్రమణలతో అందరికీ ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. సామాన్యులకు నష్టం కలగకుండా చూస్తామన్నారు. ఇళ్లు కోల్పోతున్న పేదలకు స్థిర నివాసం కల్పిస్తామన్నారు. మిడ్ మానేరు, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల విషయంలో నిర్వాసితులను భారాస ఎంత నిర్దాక్షిణ్యంగా ఖాళీ చేయించారో అందరికీ తెలుసని, ఇప్పుడు హరీశ్‌రావు, కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు.

# వ్యక్తిగతంగా అవమానిస్తే సహించం

- ఆవేదన వ్యక్తం చేసిన మంత్రి కొండా సురేఖ
- భారాస నేతల ట్రోలింగ్‌పై మండిపాటు

హైదరాబాద్, (ప్రజా మంటలు):

మహిళా మంత్రిని అని కూడా చూడకుండా అవమానిస్తూ తనపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. భారాస సోషల్ మీడియా శ్రేణులు దారుణమైన పోస్టులు పెట్టాయని అన్నారు.అధికారం కోల్పోయిన బాధలో భారాస నేతలు ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదని, కవితపట్ల ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే.. కేటీఆర్ సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. డబ్బులిచ్చి మహిళలను ట్రోల్ చేయించడం సరికాదని హెచ్చరించారు.”మొదట్నుంచి మహిళలను కేటీఆర్ దారుణంగా అవమానిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తే.. బస్సుల్లో డిస్కో డ్యాన్స్ చేస్తున్నారని అవమానించారు. చేనేత కార్మికులకు కేటీఆర్, భారాస ప్రభుత్వం చేసిందేమీ లేదు. ప్రభుత్వ విధానాల పరంగా ఎన్ని విమర్శలు చేసినా తట్టుకుంటాం. మహిళను వ్యక్తిగతంగా అవమానించడం సరికాదు.” అని కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు.

# ఉక్రెయిన్‌ను వదిలేదిలేదు

- అనుకున్నది సాధించేవరకు యుద్ధం కొనసాగిస్తాం
- పుతిన్ వీడియో సందేశం

మాస్కో (ప్రజా మంటలు):

రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపుకార్డు పడాలని ప్రపంచమంతా కోరుకుంటున్నా.. ఆ రెండు దేశాల ప్రకటనల్లో మాత్రం ఆ ఛాయలు పెద్దగా కనిపించడం లేదు. ఉక్రెయిన్‌లో తమ లక్ష్యాలను సాధిస్తామని తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ అన్నారు. “నిజం మావైపు ఉంది. అన్ని లక్ష్యాలు సాధిస్తాం” అంటూ వీడియో సందేశంలో ఆయన మాట్లాడారు. ”మన పిల్లలు, తర్వాతి తరాలకు సురక్షిత, సుసంపన్న భవిష్యత్తు అందించడం కోసం ఈ రోజు మనం పోరాడుతున్నాం” అని తన చర్యలను సమర్థించుకున్నారు.రష్యా పట్ల ద్వేష భావాన్ని పెంపొందించే ప్రచారాన్ని ఆయన ఖండించారు. తన దేశాన్ని లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్‌ను తమ కాలనీ, మిలిటరీ బేస్‌గా మార్చుకున్నారంటూ పాశ్చాత్య దేశాలను దుయ్యబట్టారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దొనెట్స్క్, లుహాన్స్క్, జపోరిజియా, ఖేర్సన్ నగరాలను ఆక్రమించుకుంది. ఉక్రెయిన్‌లోని నాలుగు ప్రాంతాలను మాస్కో స్వాధీనం చేసుకుని రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పునరేకీకరణ దినోత్సవం నిర్వహించుకుంటూ పుతిన్ ఈ వీడియో సందేశం ఇచ్చారు.ఇదిలా ఉంటే.. పాశ్చాత్య దేశాల సహకారంతో పుతిన్ సేనలపై జెలెన్‌స్కీ మిలిటరీ పోరాడుతోంది. ఎవరికీ స్పష్టమైన ఆధిక్యం మాత్రం ఇంతవరకూ దక్కలేదు. ఈ తరుణంలో యుద్ధం ముగింపు కోసం ప్రపంచనేతలు మరోసారి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయంలో భారత ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరిస్తున్నారు.

# సుదీర్ఘ న్యాయపోరాటాల వల్ల లాయర్లకే లాభం

- వివాదాలు త్వరితగతిన పరిష్కరించుకోవాలి
- సిజెఐ సూచన

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):



వైవాహిక బంధంలో వివాదాలకు సంబంధించిన ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంలో సుదీర్ఘ న్యాయపోరాటం వల్ల అది న్యాయవాదులకే ప్రయోజనంగా మారుతుందని అన్నారు. అందువల్ల పరస్పర సమ్మతితో విడాకులకు అంగీకరించాలని ఆ దంపతులకు సూచించారు. తమ జంట మధ్య వివాదానికి సంబంధించిన కేసును మరో కోర్టుకు బదిలీ చేయాలంటూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈసందర్భంగా సదరు మహిళ విద్యార్హతలను చీఫ్ జస్టిస్ అడిగారు. తాను ఎంటెక్ పూర్తిచేసి, అమెరికా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందినట్లు ఆమె సమాధాన మిచ్చారు. అయితే, ప్రస్తుతానికి తానేమీ ఉద్యోగం చేయట్లేదని పేర్కొన్నారు. దీనికి సీజేఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ స్పందిస్తూ.. మీరు విద్యావంతులు. ముందు మంచి ఉద్యోగం సంపాదించండి. ఈ కేసులో మీరు 10 ఏళ్లయినా న్యాయపోరాటం చేయగలరేమో..! కానీ దానివల్ల కేవలం న్యాయవాదులకే ప్రయోజనం కలుగుతుంది. మీరెందుకు పరస్పర సమ్మతితో విడాకులు తీసుకునేందుకు అంగీకరించ కూడదు మీరు అందుకు అంగీకరిస్తే కేసును మూసేస్తాం. మీరు వైవాహిక బంధాన్ని తిరిగి కొనసాగించే పరిస్థితుల్లో లేరని స్పష్టమవుతోంది. మీరు నిరక్షరాస్యులైతే కేసు వేరేగా ఉండొచ్చు. కానీ మీరు చదువుకున్నవారు.. ఉద్యోగం సంపాదించగలరు అని ఆ మహిళకు సూచించారు.

# పేద దళిత విద్యార్థికి సుప్రీం కోర్టు బాసట

## - ధన్‌బాద్ ఐఐటీ సీటు ఇవ్వాలని ఆదేశం

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):
పేద దళిత విద్యార్థికి సుప్రీం కోర్టు బాసటగా నిలిచింది. ఐఐటీ ధన్‌బాద్‌లో సీటు సాధించినా గడువులోగా రూ.17,500 ఫీజు కట్టలేక సీటు కోల్పోయిన విద్యార్థికి అడ్మిషన్ కల్పించాలని ఐఐటీ ధన్‌బాద్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఫీజు చెల్లించకుండా గత మూడు నెలలుగా ఏమి చేస్తున్నారని విద్యార్థి తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లా టిటోరా గ్రామానికి చెందిన అతుల్‌కుమార్ రెండో, చివరి అవకాశంలో జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ చాటి ఐఐటీ ధన్‌బాద్‌లో సీటు సాధించాడు. సీటు ఖరారు చేసేందుకు జూన్ 24 లోపు రూ.17,500 ఫీజు కట్టాల్సి ఉండగా, దినసరి కూలీలైన అతడి తల్లిదండ్రులు గడువులోగా ఫీజు కట్టలేక పోయారు. దీంతో వారి నిస్సహాయతను చూసిన టిటోడా గ్రామస్థులు విరాళాలు వేసుకొని ఆ మొత్తం సమకూర్చారు. ఈలోగా ఫీజు గడువు ముంచుకువచ్చింది. దీంతో చివరిరోజుల్లో సాంకేతిక కారణాలతో ధన్‌బాద్ ఐఐటీ ఆన్‌లైన్ పోర్టల్ పనిచేయక అతుల్ ఆ మొత్తాన్ని సకాలంలో కట్టలేకపోయాడు. సీటు వచ్చినట్టే వచ్చి చేజారింది. సాయం కోసం విద్యార్థి జాతీయ ఎస్సీ కమిషన్‌ను, జేఈఈ పరీక్ష ఝార్ఖండ్‌లో రాసినందున అక్కడి లీగల్ సర్వీసెస్ అథారిటీని ఆశ్రయించాడు. జాతీయ ఎస్సీ కమిషన్ చేతులెత్తేయగా ఝార్ఖండ్ లీగల్ సర్వీస్ అథారిటీ ఈ ఏడాది ఐఐటీ మద్రాస్ ఈ పరీక్ష నిర్వహించినందువల్ల మద్రాస్ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. మద్రాస్ హైకోర్టు దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని కోరింది. దీంతో వారు సుప్రీంను ఆశ్రయించగా వాదనలు విన్న న్యాయస్థానం విద్యార్థికి అడ్మిషన్ కల్పించాలని ఐఐటీ ధన్‌బాద్‌ను ఆదేశించింది.

# దీర్ఘకాల యుద్ధానికీ వెనుకాడం

## - ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటాం
## - హెజ్‌బొల్లా తాత్కాలిక నాయకుడు నైమ్ కసేమ్ హెచ్చరిక

బీరూట్ (ప్రజా మంటలు):
ఇజ్రాయెల్ – హెజ్‌బొల్లా మధ్య వైరం మరింత తీవ్రతరం కానున్నట్లు కనిపిస్తోంది. భీకర దాడులతో హెజ్‌బొల్లాకు చెందిన కీలక నేతలను ఇజ్రాయెల్ మట్టుబెట్టడంతో ఉద్రికత్తలు మరింత పెరిగాయి. నస్రల్లా మరణానంతరం హెజ్‌బొల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్, తాత్కాలిక నాయకుడిగా నైమ్ కసేమ్ ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆయన తొలిసారిగా ప్రసంగించారు. ఇజ్రాయెల్‌పై పోరాటం కొనసాగిస్తామని ప్రతిన బూనారు."ఇజ్రాయెల్ భూతల దాడులను ప్రారంభించాలనుకుంటే.. అందుకు మేము కూడా సిద్ధమే. హెజ్‌బొల్లాలోని కీలక మిలటరీ కమాండర్లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారు. కానీ, ఆ దాడులు మా సైనిక సామర్థ్యాలను ప్రభావితం చేయలేకపోయాయి. వారి స్థానంలో కొత్త వారిని భర్తీ చేశాం. మా ప్రాంతాలను రక్షించుకునేందుకు ఇజ్రాయెల్‌పై పోరాటం కొనసాగిస్తాం. మా సంస్థ సుదీర్ఘ యుద్ధానికి సిద్ధమైంది" అని నైమ్ కసేమ్ పేర్కొన్నారు.కాగా.. కొన్ని రోజులుగా హెజ్‌బొల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులతో విరుచుకుపడుతోంది. బీరుట్‌పై జరిగిన దాడుల్లో హెజ్‌బొల్లా అధిపతి హసన్ నస్రల్లా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత మరో కీలక నేతను కూడా ఐడీఎఫ్ దళాలు హతమార్చాయి. దీంతో పశ్చిమాసియాలో ఉద్రికత్తలు మరోసారి భగ్గుమన్నాయి. దాడులు ప్రారంభమైన 10 రోజుల వ్యవధిలోనే నస్రల్లాతో సహా ఆరుగురు కీలక కమాండర్లు మరణించారు. లెబనాన్‌లో వేయికి పైగా ప్రాణాలు కోల్పోయారు. మరణించిన వారిలో మహిళలు, చిన్నారులు కూడా ఉండడం బాధాకరం.దాడుల్లో మరణించిన నస్రల్లా మృతదేహాన్ని హెజ్‌బొల్లా స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. అయితే.. ఆయన ఒంటిపై ఎలాంటి గాయాలు కనిపించలేదు. బాంబుల వర్షం కురిసిన సమయంలో షాక్‌కి గురై ఆయన ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై హెజ్‌బొల్లా స్పష్టత ఇవ్వలేదు. ఇజ్రాయెల్ దాడుల కారణంగా 10 లక్షల మందికి పైగా తమ ప్రాంతాలను విడిచి వెళ్లినట్లు లెబనాన్ అధికారులు వెల్లడించారు.

# బీరుట్‌పై బాంబుల వర్షం

## - తొలిసారి నివాస ప్రాంతాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు - నలుగురి మృతి

బీరూట్ (ప్రజా మంటలు):



హెజ్‌బొల్లా అంతమే లక్ష్యంగా దాడులు సాగిస్తున్న ఇజ్రాయెల్ మరింత దూకుడు పెంచింది. సోమవారం తెల్లవారుజామున లెబనాన్ రాజధాని బీరుట్ నగరంలోని ఓ నివాస భవనంపై వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఈ నగరంలోని నివాస సముదాయాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ దాడులు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.కోలా ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్ భవనం పైఅంతస్తుపై ఐడీఎఫ్ బాంబులు ప్రయోగించింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసిన ఇజ్రాయెల్.. ఇప్పుడు నివాస సముదాయాలపైనా విరుచుకుపడటంతో ప్రాణనష్టం మరింత పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. హెజ్‌బొల్లా ఉగ్రవాదులు నివాస సముదాయాల్లో తమ ఆయుధాలు, క్షిపణులను దాచిపెట్టారని, వాటిని నిర్వీర్యం చేస్తామని ఇప్పటికే ఐడీఎఫ్ ప్రకటించింది. పౌరులు ఆ ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోవాలని హెచ్చరించింది.ఇదిలాఉండగా.. కోలా ప్రాంతంలో జరిగిన దాడిలో తమ సంస్థకు చెందిన ముగ్గురు నాయకులు మరణించినట్లు 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ది లిబరేషన్ ఆఫ్ పాలస్తీనా' ప్రకటించడం గమనార్హం. మరోవైపు, హెజ్‌బొల్లాతో పాటు మరో ఇస్లామిక్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ దాడులు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. హెజ్‌బొల్లా లక్ష్యంగా ఆదివారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 105 మంది మృతిచెందినట్లు లెబనాన్ (ఒవఎజీనినీని) అధికారులు వెల్లడించారు. మరో 350 మందికి పైగా గాయపడినట్లు పేర్కొన్నారు. గత రెండు వారాలుగా లెబనాన్‌లో ఐడీఎఫ్ జరుపుతున్న దాడుల్లో మొత్తం మృతుల సంఖ్య 1000 దాటినట్లు తెలిపారు. మరోవైపు, నస్రల్లా మరణంతో హెజ్‌బొల్లా కొత్త నాయకుడు ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. నస్రల్లా వారసుడిగా అతడి సమీప బంధువు హషేమ్ సఫీద్దీన్‌ను ఎన్నుకొన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, అవన్నీ తప్పుడు కథనాలని హెజ్‌బొల్లా గ్రూప్ తమ అధికారిక టెలిగ్రామ్ ఛానల్‌లో వెల్లడించింది. నాయకత్వ బాధ్యతలపై తాము ఇంకా నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది.






# మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

న్యూఢిల్లీ((ప్రజా మంటలు):
మన దేశంలో సినీ రంగానికి సంబంధించి ప్రతిష్ఠాత్మకంగా భావించే అవార్డుల్లో 'దాదా సాహెబ్ ఫాల్కే' ప్రధానమైనది. ఈ ఏడాది ఈ అవార్డుకు ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి ఎంపికైనట్టు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. అక్టోబర్ 8న జరగనున్న జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కేంద్ర, సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ పోస్ట్ పెట్టారు. "మిథున్ చక్రవర్తి అద్భుతమైన సినీ ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. భారతీయ చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలు గుర్తించి ఈ ఏడాది దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం ఆయనకు అందించాలని జ్యూరీ నిర్ణయించింది" అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ.. మిథున్ చక్రవర్తికి శుభాకాంక్షలు తెలిపారు. "భారతీయ చలన చిత్ర రంగానికి ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి చేసిన అపారమైన సేవలను గుర్తించి ఆయనకు ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించడం ఆనందంగా ఉంది. విభిన్నమైన నటనతో ఆయన ఎన్నో తరాలను అలరించారు. ఎంతోమంది అభిమానాన్ని పొందారు. ఆయనకు నా అభినందనలు" అని ప్రధాని పేర్కొన్నారు.ఈ పురస్కారానికి తాను ఎంపిక కావడంపై మిథున్ ఆనందం వ్యక్తంచేశారు. "మాటలు రావడం లేదు. ఇలాంటి గొప్ప విజయాన్ని నేను అస్సలు ఊహించలేదు. చాలా సంతోషంగా ఉన్నా. నా కుటుంబానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు దీనిని అంకితం చేస్తున్నా" అని తెలిపారు.పశ్చిమబెంగాల్‌కు చెందిన మిథున్ చక్రవర్తి.. బాలీవుడ్‌లో ఎన్నో చిత్రాల్లో యాక్ట్ చేసి పేరు ప్రఖ్యాతులు సొంతం చేసుకున్నారు. హీరోగానే కాకుండా సహాయనటుడు, విలన్‌గా కూడా ఆయన ఎంతోమంది స్టార్ హీరోల చిత్రాల్లో నటించారు. 1976లో 'మృగాయ'తో నటుడిగా ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. 'ముక్తి', 'బన్సారీ', 'అమర్‌దీప్', 'ప్రేమ్ వివాహ్', 'భయానక్', 'కస్తూరి', 'కిస్మత్', 'మే ఔర్ మేరా సాథి', 'సాహస్', 'వాంటెడ్', 'బాక్సర్', 'త్రినేత్ర', 'దుష్మన్', 'దలాల్', 'భీష్మ', 'సుల్తాన్', 'గురు', 'కిక్', 'బాస్', డిస్కోడాన్సర్ వంటి చిత్రాలు ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టాయి. హిందీ, బెంగాలీ చిత్రాలతోపాటు కన్నడ, తెలుగు, ఒరియా, భోజ్‌పురి చిత్రాల్లోనూ ఆయన నటించారు. 'గోపాల గోపాల'తో తెలుగు వారికి సుపరిచితమయ్యారు. ఇందులో ఆయన ప్రతినాయకుడిగా కనిపించారు. అనంతరం 'మలుపు' అనే టాలీవుడ్ మూవీలోనూ ఆయన యాక్ట్ చేశారు. ''ఐ యామే డిస్కో డాన్సర్" అన్న పాటతో దేశవిదేశాల్లో గుర్తింపు తెచ్చుకొన్నారు. ఈ ఏడాది ఆరంభంలో ఆయనకు పద్మభూషణ్ అవార్డును కేంద్రం అందజేసింది.

## దయ్యాలు వేదాలు వల్లించినట్లు బీఆరెఎస్ నేతల తీరు

## - మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్ (ప్రజా మంటలు):
భారాస నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు అన్యాయం చేస్తున్నామని దుమ్మెత్తి పోస్తున్న భారాస నేతలు.. అప్పట్లో రైతులకు బేడీలు వేసి తీసుకెళ్లలేదా? అని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదన్నారు. మూసీ పరివాహకంలో ఏ ఒక్క పేదకు అన్యాయం జరగదని అన్నారు. అన్ని పార్టీల ఎన్నికల అజెండాలో మూసీ ప్రక్షాళన ఉంది. మూసీ పరివాహకంలో ఇప్పటివరకు ఒక్క పేదవాడి ఇల్లు కూడా కూల్చలేదు. నది పక్కనున్న వ్యర్థాలను మాత్రమే తొలగించాం. దేశంలోనే అత్యంత కలుషితమైన నదిగా మూసీ నదికి పేరుంది. గడిచిన పదేళ్లలో 1500 చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఎక్కువశాతం చెరువులను భారాస నేతలే కబ్జా చేశారు. అరగంట వాన పడితే హైదరాబాద్ పరిస్థితి దారుణంగా తయారవుతోంది. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకొచ్చి ఎంత మంది రైతులను పొట్టన పెట్టుకుందో అందరికీ తెలుసని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అలాంటి బిజెపి నేతలు రైతుల గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వారికి రైతుల గురించి ఏం తెలుసున్నారు. ఇంతకన్నా దారుణం లేదన్నారు.

# రెజ్లర్లపై చిన్నచూపేలా..!

## - వారిని కలవడానికి మోదీకి ఆమాత్రం సమయం దొరకలేదా..?:

## - ప్రధానిపై ప్రియాంక విమర్శలు

చండీగఢ్ (ప్రజా మంటలు):
హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజులే మిగిలిఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అధికార పీఠాన్ని సొంతం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే అంబాలలో కాంగ్రెస్ ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మోదీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "మన దేశ స్టార్ రెజర్లు అసలు ఏం చేశారు..? న్యాయం కోసం రోడ్డుపై నిరసనలు తెలిపారు. అయినా, రెజ్లర్లను కలవడానికి ప్రధాని నరేంద్ర మోదీకి 5 నిమిషాల సమయం కూడా దొరకలేదు. ఇంతవరకు ఆయన ఒక్కసారి కూడా వారితో సమావేశం కాలేదు. రెజ్లర్లను భాజపా ప్రభుత్వం రోడ్డున పడేసింది. ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో ప్రజలంతా చూశారు. ఆత్మగౌరవం కోసం మీరంతా పోరాడుతున్నారు. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ఇంతవరకు మీకోసం మోదీ సర్కార్ ఏమీ చేయలేదు. హరియాణా ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలంటే భాజపా ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉంది" అంటూ ప్రియాంక గాంధీ విరుచుకుపడ్డారు.భారత రాజ్యాంగ మార్పు గురించి కొందరు నాయకులు మాట్లాడుతున్నారని.. అలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని హరియాణా ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. ఫలితాలు 8న విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్, భాజపాతో సహా ఇతర పార్టీలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే రెజ్లర్ల సమస్యను ప్రియాంక ప్రస్తావిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు కురిపించారు.ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. "ఎన్నికల తర్వాత హరియాణాలో మార్పు వస్తుంది. కానీ, కేంద్రంలో మా ప్రభుత్వం ఏర్పాటయ్యాక పేదల జేబుల్లోకి ఎంత డబ్బు వెళ్తోంది.. వారి జేబుల నుంచి (భాజపాను ఉద్దేశిస్తూ) ఎంత బయటకు వస్తుందన్నది తెలుసుకుంటా. ఈ విషయాన్ని మాత్రం అంత సులభంగా వదిలిపెట్టను. ప్రస్తుతం హరియాణాలో పోటీకి దిగిన చిన్న పార్టీలన్నీ భాజపాకు చెందినవే. వారి రిమోట్ కంట్రోల్ కాషాయ పార్టీ చేతిలో ఉంది. ప్రధానంగా కాంగ్రెస్– భాజపా మధ్యే పోరు కొనసాగుతోంది" అంటూ తీవ్ర విమర్శలు చేశారు

# ముడా కేసులో సిద్దరామయ్యపై కేసు

## - నమోదు చేసిన ఈడీ

బెంగళూరు,సెప్టెంబర్ 30(ప్రజా మంటలు): కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం చర్యలు చేపట్టింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కుంభకోణం ఆరోపణలపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి, ఆయనకు భూమిని అమ్మిన దేవరాజుపై సెప్టెంబర్ 27న మైసూరు లోకాయుక్త నమోదు చేసిన కేసును ఈసీ పరిగణనలోకి తీసుకున్నది. ఈ నేపథ్యంలో వారిపై ఈడీ కేసు నమోదుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు సమాచార నివేదిక (ఈసీఐఆర్)ను దాఖలు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ)లోని సెక్షన్లను ఈసీఐఆర్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలో నిందితులకు ఈడీ సమన్లు జారీ చేసి ప్రశ్నించడంతోపాటు వారి ఆస్తులను అటాచ్ చేసే అవకాశం ఉంది. కాగా, సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి ఆమె సోదరుడు బహుమతిగా ఇచ్చిన భూమిని ముడా సంస్థ స్వాధీనం చేసుకున్నది. ఆ భూమికి బదులుగా కోట్ల విలువైన 14 ఎ÷–లాట్లను ఆమెకు కేటాయించింది. ఇందులో భారీగా అవినీతి, అక్రమాలు జరిగినట్లు కర్ణాటకలోని ప్రతిపక్షమైన బీజేపీ ఆరోపించింది. దీంతో సీఎం సిద్ధరామయ్యపై విచారణ జరిపేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అనుమతి ఇచ్చారు. మరోవైపు గవర్నర్ నిర్ణయాన్ని కర్ణాటక హైకోర్టు సమర్థించింది. అనంతరం లోకాయుక్త పోలీసుల విచారణకు బెంగళూరులోని ప్రత్యేక కోర్టు కూడా గత వారం ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య, బావమరిది, భూమిని అమ్మిన వ్యక్తిపై లోకాయుక్త పోలీసులు కేసు నమోదు చేశారు. దీని ఆధారంగా ఈడీ కూడా సోమవారం కేసు నమోదు చేసింది.
ఆనంద కన్వెన్షన్‌లో వాటా ఆరోపణలు

## కాంగ్రెస్ ఎంపి అనిల్ యాదవ్‌పై హరీష్ మండిపాటు

హైదరాబాద్,సెప్టెంబర్30 (ప్రజా మంటలు): ప్రజా సమస్యలపై పోరాడుతున్న నా పై బురదజల్లే వికృత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపింది. ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికి గోబెల్స్ ప్రచారాన్ని ఆశ్రయిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హిమాయత్ సాగర్‌లో ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఆనంద కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు వాటాలు ఉన్నాయంటూ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఎలాంటి రుజువులు లేకుండా అనిల్ కుమార్ యాదవ్(ఓఖ ఒనితి ఐబీపజీస జజీటజీల) గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. తనకు గోల్కొండ, చార్మినార్‌లో కూడా వాటాలు ఉన్నాయని అంటారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. అబద్ధపు ప్రచారాలు చేస్తున్న అనిల్ కుమార్ యాదవ్‌కు లీగల్ నోటీసు పంపుతున్నా.. బహిరంగ క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

# రుణమాఫీపై రైతులను మోసం చేసిన ప్రభుత్వం

## మండిపడ్డ మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్,సెప్టెంబర్30 (ప్రజా మంటలు):
రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చక పోవడం కాంగ్రెస్ వైఫల్యమని అన్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 3,79 లక్షల రైతులకు రుణమాఫీ కావాల్సి ఉండగా, 1.75 లక్షల మందికి మాత్రమే రైతులకు మాఫీ అయ్యిందన్నారు. ఇంకా 2.04 లక్షల రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో 48 వేల మందికి గాను 32 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదని వివరించారు. సంపూర్ణ మాఫీ చేసే వరకూ వదిలేది లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఇంటింటి హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి, సీజనల్, ఇతర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుందని వేముల గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్‌కు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని, దీంతో సీజనల్ వ్యాధులు విజృంభించాయన్నారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎంల సేవలను కూడా సరిగా వాడుకోలేక పోతోందన్నారు. వెంటనే హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కా పాడాలని కోరారు. ప్రభుత్వ దవాఖానల్లో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు, చికెన్ గున్యా లాంటి వాటికి మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఉమ్మడి జిల్లాలో సగం మంది రైతుల రుణాలను కూడా మాఫీ చేయలేదని, రైతు భరోసా కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఎన్నికలప్పుడు అన్ని రకాల వడ్లకు బోనస్ ఇచ్చి కొంటామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడేమో సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. మక్క, సోయా, వరి పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వమే ఆయా పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం నిర్ణయించిన ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని వరంగల్ రైతు డిక్లరేషన్‌లో, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారని, చెప్పినట్లే బోనస్ చెల్లించి రైతుల పంటలను కొనుగోలు చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా మక్కజొన్న సాగు చేశారని, పంట కోతలు కూడా ప్రారంభమయ్యాయన్నారు. కానీ ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. దీంతో దళారులు తక్కువ ధరకే కొంటుండడంతో రైతులు ఎకరాకు రూ.60 వేల దాకా నష్టపోతున్నారన్నారు. మక్కకు కేంద్రం నిర్ణయించిన మద్దతు ధర రూ.2,225లకు తోడు కాంగ్రెస్ ఇస్తామన్న రూ.500 బోనస్ చెల్లించి రాష్ట్ర ప్రభుత్వమే పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, సోయా పంట మద్దతు ధర రూ.4,892 కాగా, దళారులు రూ.4,300 మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు. ప్రైవేట్ వ్యాపారులు సోయా కొనడం ద్వారా రైతులు రూ.500 బోనస్‌తో కలిపి క్వింటాల్‌కు రూ.1100 నష్టపోతున్నారన్నారు. వడ్లకు బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు సన్నవడ్లకే ఇస్తామని మాట మార్చిందని దుయ్యబట్టారు. రుణమాఫీ విషయంలోనూ అలాగే చేసిందన్నారు.

## ముడా కేసులో ఇడి చర్యలు
## సిద్దరామయ్యపై కేసు నమోదు

బెంగళూరు,సెప్టెంబర్ 30 (ప్రజా మంటలు):
కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం చర్యలు చేపట్టింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కుంభకోణం ఆరోపణలపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి, ఆయనకు భూమిని అమ్మిన దేవరాజుపై సెప్టెంబర్ 27న మైసూరు లోకాయుక్త నమోదు చేసిన కేసును ఈసీ పరిగణనలోకి తీసుకున్నది. ఈ నేపథ్యంలో వారిపై ఈడీ కేసు నమోదుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు సమాచార నివేదిక (ఈసీఐఆర్)ను దాఖలు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ)లోని సెక్షన్లను ఈసీఐఆర్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలో నిందితులకు ఈడీ సమన్లు జారీ చేసి ప్రశ్నించడంతోపాటు వారి ఆస్తులను అటాచ్ చేసే అవకాశం ఉంది. కాగా, సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి ఆమె సోదరుడు బహుమతిగా ఇచ్చిన భూమిని ముడా సంస్థ స్వాధీనం చేసుకున్నది. ఆ భూమికి బదులుగా కోట్ల విలువైన 14 ఎ÷–లాట్లను ఆమెకు కేటాయించింది. ఇందులో భారీగా అవినీతి, అక్రమాలు జరిగినట్లు కర్ణాటకలోని ప్రతిపక్షమైన బీజేపీ ఆరోపించింది. దీంతో సీఎం సిద్ధరామయ్యపై విచారణ జరిపేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అనుమతి ఇచ్చారు. మరోవైపు గవర్నర్ నిర్ణయాన్ని కర్ణాటక హైకోర్టు సమర్థించింది. అనంతరం లోకాయుక్త పోలీసుల విచారణకు బెంగళూరులోని ప్రత్యేక కోర్టు కూడా గత వారం ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య, బావమరిది, భూమిని అమ్మిన వ్యక్తిపై లోకాయుక్త పోలీసులు కేసు నమోదు చేశారు. దీని ఆధారంగా ఈడీ కూడా సోమవారం కేసు నమోదు చేసింది.

# మూసీ స్కీం వెనుక భారీ స్కాం- కేటీఆర్ ఆరోపణ



హైదరాబాద్ ప్రజా మంటలు: మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. లక్షన్నర కోట్లు కర్చు పెట్టి ఎవరిని ఉద్ధరిస్తారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎంని ప్రశ్నిస్తున్నా. మేం మొత్తం దేశంలో ఉండే అన్ని ప్రాజెక్టుల వివరాలు తెప్పించాం. నామామి గంగే డీపీఆర్, ప్రాజెక్ట్ వివరాలు.. ప్రాజెక్టు పూర్వపరాలు తెప్పించాం. నమామి గంగే ప్రాజెక్టుపై ఆసక్తితో వివరాలు తెప్పించాను. 2400 కిలోమీటర్ల గంగానది ప్రక్షాళన కోసం కేంద్రం ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసింది. ఈ ప్రాజెక్టుకు పెట్టిన బడ్జెట్ రూ.40వేలకోట్లు. 2400 కిలోమీటర్ల గంగా నదికి రూ.40వేలుకోట్లు. 50 కిలోమీటర్ల మూసీ సుందరీకరణ కోసం ఈ ముఖ్యమంత్రి రూ.1.50లక్షలకోట్ల ఖర్చు అవుతుందని సీఎం చెబుతున్నారు. దీన్ని స్కామ్ అనక ఏమనాలి. దీనివెనుక ఉన్న మతలబు ఏంటీ? చెప్పాలి కదా. అనుమతులు ఇచ్చిన ఇండ్లను కూల్చడమంటే ప్రభుత్వానికి తన వ్యవస్థ మీద, తన యంత్రాంగం, పరిపాలనపై తనకే పట్టులేనితనానికి నిదర్శనం కాదా? అని అడుగుతున్నానన్నారు. మున్సిపల్ మంత్రిగా నేను ఎనిమిదేళు పని చేశాను. కూల్చాల్సి వస్తే.. మొదట కూల్చాల్సింది హైడ్రా కమిషనర్ ఆఫీస్‌ను. కమిషనర్ ఎక్కడ కుసున్నడో.. బుద్ధ భవన్ నాలామీదున్న ఉన్నది. దాంట్లోనే ఎలక్షన్ కమిషనర్ ఉన్నడు. హైడ్రా కమిషనర్ ఉన్నరు. అందులో ఉమెన్స్ కమిషన్ ఉన్నది. మొదట ఆ భవనం కూల్చాలి. రెండోది ఏ జీహెచ్ఎంసీ పర్మిషన్లు ఇస్తదో.. ఆ జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని కూల్చాలి. జీహెచ్ఎంసీ ఆఫీస్ కూడా నాలాపైనే ఉన్నది. మరి ఇతరులకు సుద్దులు చెప్పే ముందు ఇక్కడి నుంచే మొదలిపెట్టాలి. నాకు తెలిసి సీఎంకి అవకాశం ఇస్తే.. కొత్తగా కట్టుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం కూలుస్తడు. ఆయనో లక్ష్యం పెట్టుకున్నడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా పెట్టుకున్నడు. సెక్రటేరియట్ చూడంగనే అందరికీ కేసీఆర్ గుర్తుకు వస్తడు. మొన్న గణపతి బొప్ప మోరియా అనుకుంటా వెళ్లారు. అక్కడికి రాంగనే కేసీఆర్ గుర్తుకు వచ్చిండు.. కేసీఆర్ పాటలు పెట్టంగనే ముఖ్యమంత్రికి ఇరిటేషన్ వస్తున్నది. మూసీ బాధితుల ఆక్రందనలు చేస్తున్నా.. ఇబ్బంది పడుతుంటే.. నిన్న మొన్నటి వరకు డైలాగ్‌లు కొట్టిన మీ అధినాయకులు ఎక్కడా? మీ రాహుల్ గాంధీ యేడీ? మీ ప్రియాంక గాంధీ ఎక్కడ? అని ప్రశ్నించారు. కాళేశ్వరం అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీస్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. ఒక పంటకు 40లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టు. పరిశ్రమలకు 10శాతం నీళ్లు వస్తాయి. హైదరాబాద్ మహానగరంతో పాటు వేలాది గ్రామాలకు తాగునీరు ఇచ్చే ప్రాజెక్టు. హైదరాబాద్ నెత్తిమీద శాశ్వతంగా ఒక కుండపెట్టినట్టే కరువు తీర్చే కల్పతురువు కాళేశ్వరం. కాళేశ్వరం కట్టం తర్వాత వరిసాగులో భారతదేశంలో తెలంగాణ టాప్. ఇది కాళేశ్వరం పుణ్యం కాదా? రూ.లక్షకోట్ల పెట్టుబడితో ఏం జరిగిందంటే.. తెలంగాణ వరిసాగులో టాప్‌గా నిలిచింది' అన్నారు. కాళేశ్వరంతో తాగునీటి సమస్య పోయింది. హైదరాబాద్‌కు తాగునీటి సమస్య రానే రాదు. ఇప్పటికే మూసీ కింద ఉన్న ఆయకట్టు కాకుండా కొత్తగా ఏమన్న వస్తుందా? మూసీ ప్రాజెక్టులో రిజర్వాయర్ ఉన్నదా? పంప్ హౌస్ ఉన్నదా? అండర్‌గ్రౌండ్ టన్నెల్ ఉన్నదా? ఏం లేకున్నా రూ.1.50లక్షలకోట్లంటే స్కామ్ కాదా? అని తెలిపారు.థేమ్స్ నదికి కూడా ఖర్చుపెట్టింది దాదాపు రూ.40వేలకోట్లు. వీటన్నింటికంటే అద్భుతాన్ని ఆవిష్కరిస్తా నంటే.. రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ ఎంత? రాష్ట్ర ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఎంత? ఎవరి కోసం మూసీ ప్రాజెక్టు చేపడుతున్నవ్ చెప్పాలి. ఇంత వరకు రైతుబంధు దిక్కులేదు. కొత్త హామీలు కాదు.. ఇచ్చిన హామీలు ఏమాయ్యాయంటూ.. పెన్షన్లు ఎగ్గొట్టావంటే చెప్పేటోడు లేడు' కేటీఆర్ మండిపడ్డారు.వంద రోజుల్లో చేస్తామన్న పనులను 300 రోజులు దాటినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. వంద రోజుల్లోనే హామీలన్నీ నెరవేరుస్తామని పత్రికల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేదన్నారు. మూసీ పరివాహక ప్రజల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తోన్న తీరు సరైంది కాదు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇళ్లకు పట్టాలు వచ్చాయని పలువురు ప్రజలు చెప్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసినప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకు చెప్తున్నారని పేదలు అడుగుతున్నారు. గతంలో 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ.. చెరువులకు హద్దులు ఎందుకు గుర్తించలేదన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని అన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు కానీ.. కూల్చుతామని ఎన్నికల ముందు చెప్పారా? సాగరహారం లాంటి ఉద్యమాలు మళ్లీ రావాల్సిన అవసరం ఉంది. ప్రజలు తిరగబడితే మంత్రులు ఊళ్లల్లో కూడా తిరగలేరు. పేద ప్రజల ఇళ్లను ఇలా కూల్చేస్తూ ఉంటే మేం చూస్తూ ఊరుకోం. ఇకపై బుల్డోజర్లకు భారాస నేతలు అడ్డుగా ఉంటారని కేటీఆర్ హెచ్చరించారు.

# శరన్నవరాత్రికి సిద్ధమైన బాసర

## 3నుంచి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు

## భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

బాసర,సెప్టెంబర్ 30

ప్రజా మంటలు: చదువుల తల్లి కొలువై ఉన్న బాసర శ్రీ సరస్వతీ ఆలయం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నది. వచ్చే నెల 3 నుంచి 12 వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు తొమ్మిది రూపాల్లో భక్తులకు దర్శన మివ్వనున్నారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం రోజున అక్షర శ్రీకర పూజలు జరిపిస్తే చిన్నారులు ఉన్నత విద్యావంతులు అవుతారని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా పలు సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు.నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు తొమ్మిది రూపాలలో భక్తులకు దర్శనమిస్తారు. మొదటి రోజైన అక్టోబర్ 3న శైలపుత్రిగా, రెండో రోజు బ్రహ్మచారిణి, మూడో రోజు చంద్రగంట, నాలుగో రోజైన అక్టోబర్ 6న కూష్మాండ అవతారం, ఐదో రోజు స్కందమాత, ఆరో రోజు కాత్యాయని అవతారం, ఏడో రోజు కాళరాత్రి అలంకారం, ఎనిమిదో రోజు మహా గౌరీ, తొమ్మిదో రోజు సిద్ధ ధాత్రి అలంకారం భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ తొమ్మిది రోజులూ ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు ఒక్కో నైవేద్యాన్ని సమర్పిస్తారు. అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవానలు పురస్కరించుకుని పలు ఆర్జిత సేవలు రద్దు చేశారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# మూసీ ప్రజల ఆగ్రహావేశాలను గుర్తించాలి !

ఏ ప్రభుత్వం వచ్చినా..తమ ప్రాధాన్యాలనే ఎంచుకుంటున్నారు తప్ప ప్రజల ఎజెండాతో ముందుకు పోవడం లేదు. ప్రజలకు ఏం చేస్తే మేలు కలుగుతుంది..దీర్ఘకాల సమస్యలను ఎలా పరిష్కరించాలి అన్న ధ్యాస కాని, పట్టుదల కానీ ఉండడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే ఉంది. ఒక్కరి నాయకత్వంలో ప్రభుత్వం నడవడం లేదని తేలిపోయింది. మంత్రులు ఎవరికివారు ముందుకు సాగుతు న్నారు. ఎవరికి తోచిన ప్రకటనలు వారు చేస్తున్నారు. సమిష్టిగా నిర్ణయాలు జరగడం లేదన్న ప్రచారం వస్తోంది.రుణమాఫీ విషయంలో స్పష్టత లేకుండా పోయింది. రేషన్ కార్డుల్లో స్పష్టత లేదు. అనర్హుల కార్డులు తొలగించే చర్యలు కానరావడం లేదు. బియ్యం ధరలను పెంచడం లేదు. ఆరోగ్యశ్రీపైనా స్పష్టత లేదు. ఆస్పత్రులను బలోపేతం చేస్తే ఆరోగ్యశ్రీ అవసరం లేకుండా చేయవచ్చు. కానీ అలాంటి కార్యక్రమాలు కదలడం లేదు. అక్రమ నిర్మాణాలపైనా స్పష్టత కానరావడం లేదు. హైడ్రా చేపట్టిన కొన్ని కూల్చివేతలపై ప్రజల్లో స్పందన వచ్చిది. కానీ మూసీ కూల్చివేతల సరికి వచ్చే సరికి వ్యతిరేకత పెరుగుతోంది. మూసీ సుందరీకరణ ఎంత ముఖ్యమో..అక్కడి ప్రజల జీవనం కూడా అంతే ముఖ్యం. వారి అస్తుల రోణ కూడా అంతే ముఖ్యం అని తొలుత గుర్తించాలి. అంటే సామాన్యుల విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సి ఉంది. గత 20 ఏళ్లుగా ఆక్రమణలను చూసీచూడనట్లుగా వదిలేసి ఇప్పటికిప్పుడు ప్రజలను రోడ్డున పడేస్తామంటే సరికాదు. బ్యాంక్ లోన్లపై ప్రభుత్వం ఏం చేయబోతుందో చెప్పడం లేదు. జాగాలు అమ్మినవారు ఎవరు..రిజిస్ట్రేషన్ చేసిన వారు..కరెంట్ ఇచ్చిన వారు,నల్లా ఇచ్చిన వారంతా ప్రభుత్వాధకారులే అని మరవరాదు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఆచరణ సాధ్యమయ్యే పనులే చేపట్టాలి. చెరువులు, జలాశయాల పరిరక్షణ అవసరమే. అంతమాత్రాన ఈ విషయంలో సామాన్యుల జీవితాలు కూడా ముఖ్యమేనని గమనించాలి. మూసీలో ఆక్రమణల పేరిట వేలాది ఇళ్లు కూల్చడం ప్రజల్లో వ్యతిరేకతకు దారితీస్తుంది. హైడ్రా చర్యల వల్ల ఏ పాపం తెలియనివాళ్లు నిరాశ్రయులు అవుతున్నారు. ఫాం హౌజ్‌లను, అతిథి గృహాలను నిబంధనలను అతిక్రమించి నిర్మిస్తే కూల్చినా ఫర్వాలేదు. అన్ని అనుమతుల తో పేదలు, మధ్యతరగతివారు నిర్మించుకున్న ఇల్లను అదికూడా, దశాబ్దాల క్రితం నిర్మించుకున్న వాటిని తొలగించాలనుకోవడం మంచిది కాదు. ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖంను అక్రమించడం పరిపాటిగా మారింది. రాజకీయ పార్టీలు ఇందుకు బాధ్యత వహించాలి. ఈ చర్యలను ఇకముందు ప్రోత్సహించకుండా చూసుకోవాలి. మూసీ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనుకోవడంలో తప్పు లేదు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం కూడా తప్పుకాదు. అయితే... దశాబ్దాలుగా మూసీలో ఆక్రమణలు జరిగాయి. వేలాది మంది ఇళ్లను నిర్మించుకున్నారు. ఫాం హౌస్‌ల కూల్చివేతలు జరిగినప్పుడు ప్రజల్లో సానుకూల స్పందన ఏర్పడింది. అయితే, హైడ్రా దూకుడు పెంచి సామాన్య ప్రజలు నిర్మించుకున్న ఇళ్లను కూడా కూల్చివేయడం ప్రారంభించగానే ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. చెరువులు, జలాశయాల ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లను ముందుగా నిర్ణయించకుండా, ఇతర శాఖల అనుమతులతో నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం సమర్థనీయం కాదు. అందుకే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. దీనిని విపక్షాలు కూడా అవకాశంగా తీసుకుంటున్నాయి. దీంతో హైడ్రా చర్యలకు మొదటికే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రజల్లో వ్యతిరేకతకు దారితీస్తున్న చర్యల విషయంలో ఆచితూచి అడుగు వేయాల్సి ఉంటుంది. మరోవైపు మూసీనది ప్రక్షాళన పేరుతో జనావాసాలను ఖాళీ చేయించడంపై కూడా ప్రజల్లో ఆగ్రహావేశాలు నెలకొన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. క్షేత్రస్థాయిలో విషయాలను తెలుసుకోవాలి. కూల్చివేతలకు తాత్కాలికంగా విరామం ప్రకటించాలి. మొత్తం పరిస్థితిని సమీక్షించాలి. రెండు రోజుల క్రితం సంగారెడ్డి వద్ద ఎవరో చెరువులో నాలుగు అంతస్తుల భవనం నిర్మించుకున్నారు. అలాంటి వాటిని కూల్చగానే ప్రజలు హర్షించారు. మూసీ ఆక్రమణలు జరగడానికి గత ప్రభుత్వాలే కారణం. సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. రాజకీయ పార్టీలు ఒత్తిళ్లు తెచ్చి ఆక్రమణల కు పాల్పడి నిర్మించుకున్న కాలనీలకు ఆయా శాఖల అధికారులతో నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను సమకూర్చాయి. ఓట్లకోసం ఖాళీ స్థలాలను ఆక్రమింపజేయడం మన రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. ఇలా ఆక్రమిత ప్రాంతాల్లో నిర్మితమైన ఇళ్లు చేతులు మారాయి. ఇప్పుడు డబ్బు పెట్టి వాటిని కొనుగోలు చేసినవాళ్లు లబోదిబోమంటున్నారు. కూల్చివేతలపై ప్రజల్లో వ్యతిరేకత బలపడకముందే ప్రభుత్వం మేలుకోవాలి. ప్రజల్లో మరింత వ్యతిరేక వ్యాపించక ముందే ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. తెలంగాణలో కూల్చివేతలు మాత్రమే జరుగుతున్నాయని, అభివృద్ధి పక్కకు పోయిందన్న వాదన వస్తోంది. నిజానికి ప్రజలకు ఏం చేస్తే బాగుంటుందో..ఏం చేస్తే రాష్ట్రం బాగుపడుతుందో అలాంటి వాటిపై దృష్టి సారించాలి. ప్రభుత్వం తలపెట్టిన మూసీ ప్రాజెక్టుపై మేధావులు, ఇంజనీర్లతో అధ్యయనం చేయాలి. ఆక్రమణలకు పాల్పడిన వారిని ముందుగా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి. ఆక్రమణలకు పాల్పడి ఇళ్లు నిర్మించి విక్రయించిన వారి నుంచి జరిమానా వసూలు చేసి బాధితులకు నష్టపరిహారం చెల్లించడం వంటి చర్యలపై దృష్టిపెట్టాలి. ఏళ్ల తరబడి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఆక్రమణ అనేది హక్కుగా మారింది. హైడ్రా చర్యలను తొలుత స్వాగతించిన ప్రజలు, ప్రతిపక్షాలు ఇప్పుడు వ్యతిరేకిస్తున్నారు. అంటే ప్రజలకు ఇబ్బంద ఇకలిగితే ఎవరైనా గళం ఎత్తుతారు. ఈ క్రమంలో హైడ్రాకు విధివిధానలు ఖరారు చేయాలి. ప్రజలకు గుదిబండగా మారిన పథకాలను సమీక్షించాలి. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం వేగం పెంచాలి. గ్రామాల ప్రజలు నగరాలపై పడకుండా గ్రామాల్లో పనులు జరిగేలా చూడాలి. అక్కడ ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. అప్పుడే నగరాలపై భారం కూడా తప్పుతుంది.

# సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల సెప్టెంబర్ 30 ప్రజా మంటలు

నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా గా ఎస్పి మాట్లాడుతూ.... పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. ఎస్సి/ ఎస్టీ కేస్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట పోలీసు శాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర



సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పి డి ఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. వచ్చె నెల 4 వ తేదీన ప్రారంభంకానున్న దుర్గా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు

విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహించిన , రాజి పడదగిన కేసులలో లోక్ అదాలత్ లో పరిష్కరించేందుకు కృషి చేసిన పోలీస్ అధికారులను మరి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ యొక్క సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు , డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, రంగా రెడ్డి మరియు డి సి ఆర్ బి, సి సి ఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, , లక్ష్మీనారాయణ , రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,,నిరంజన్ రెడ్డి, మరియు ఎస్.ఐ లు, డి సి ఆర్ బి , ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

## బిఆర్ఎస్ మండల పార్టీఅధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో

ఎల్కతుర్తి సెప్టెంబర్ 30 ప్రజా మంటలు: ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఒడితల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూహుస్నాబాద్ నియోజక వర్గం అభివృద్ధి పదంలో నడిపిన మహా నాయకుడు ప్రజల హృదయంలో నిలిచిపోయిన అభివృద్ధి ప్రదాత ప్రజా క్షేమమే తన క్షేమంగా భావించె నాయకుడు ఎవరికి ఆపద వచ్చిన నేనున్నా అనే భరోసానిచ్చే మహా నాయకుడు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మండల పార్టీ పక్షాన తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్ మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ జాగృతి మండల అధ్యక్షులు గోడిశాల విక్రమ్ గౌడ్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ సీనియర్ నాయకులు గుండా ప్రతాపరెడ్డి కొమురయ్య సాంబమూర్తి గౌడ్ రాజేశ్వరరావు శ్రీనివాస్ శివాజీ రాజ్ కుమార్ యూత్ నాయకులు స్వామి రావు కార్తీక్ సాంబ రాజు కృష్ణ వేణి రజిత అనూష భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): జనగామ జిల్లాలోని శామీర్పేట్ లో గల రమాదేవి ఫంక్షన్ హాల్ లో జిల్లా సంక్షేమ శాఖ (ఐసీడీఎస్ జనగామ ప్రాజెక్టు) ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెల మొత్తం పోషణ మాసంగా నిర్వహించామని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు రక్తహీనత బారిన పడకుండా ఈ పోషణ మాసాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. ప్రథమంగా ఆశాలు, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, సీడీపీవోలు, అంగన్వాడీ టీచర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి పౌష్టికాహారం, ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి, సామ్ లో ఉన్న చిన్నారులను మూడు నెలల్లోగా మామ్ లోకి తీసుకురావాలని, మామ్ లో ఉన్న చిన్నారులను సాధారణ స్థితికి తీసుకురావాలని, ప్రతి ఒక్క సూపర్వైజర్ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారుల పోషణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, టీఎల్ఎం మెటీరియల్ ను చక్కగా చేపట్టినందుకు సూపర్వైజర్ లు, అంగన్వాడీ టీచర్లను అభినందించారు. అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ విద్య గురించి పంచాయతీ కార్యదర్శుల సహాయంతో ఇంటింటికీ వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా వివిధ కేంద్రాల్లో న్యూట్రిషన్ గార్డెన్ ల ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. అలాగే గర్భిణీలకు సీమంత వేడుకలను నిర్వహించి, సారె సమర్పించారు. అనంతరం పూర్వ ప్రాథమిక విద్య ప్రణాళిక స్టాల్ ను సందర్శించి, పర్యవేక్షించారు. అదే విధంగా చిరుధాన్యాలు, చిరుధాన్యాలతో చేసిన వివిధ వంటకాలను రుచి చూశారు. పండ్లు, కూరగాయలు, ఆకుకూరల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఆశా కార్యకర్తల దినచర్య రికార్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జయంతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, జెడ్పీ సీఈవో సరిత, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, చేనేత, జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, ఇతర అధికారులు, సీడీపీవో రమాదేవి, ఏసీడీపీఓ సత్యవతి, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, పోషణ అభియాన్, సఖీ, ఐసిపిఎస్ బృందాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# స్రవంతి జూనియర్ కళాశాలలో ముందస్తు బతకమ్మ సంబరాలు

## పూలను పూజించే పండుగ బతుకమ్మ పండుగ

## కరెస్పాండెంట్ డా. పుల్లూరి సంపత్ రావు



జమ్మికుంట సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు... విద్యార్థినిలు, అధ్యాపకులు బతుకమ్మలతో ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత ఉన్నాయని అన్నారు...ప్రకృతిని పూ జించే పండుగ బతుకమ్మ అని,తొమ్మిది రోజులు తొమ్మిది రకాల ప్రసాదాలతో పూజిస్తూ, తీరొక్క పూలతో పూజిస్తారని అన్నా రు. ప్రేమాను రాగాలకు ప్రతీక అని, ఆడపడు చులకు అతి పెద్ద పండుగ బతుకు పండగ అని అభివర్ణించారు. మన సంస్కృతి సంప్రదాయా లను భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు,కళాశాల డైరెక్టర్లు కొండ విజయ్, రహమాన్ ఖాన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బతుకమ్మ తెలంగాణ అస్తిత్వానికి నిదర్శనం

## జస్టిస్ నీలిమ జిల్లా జడ్జి జగిత్యాల



జగిత్యాల సెప్టెంబర్ 30 ( ప్రజామంటలు): జగిత్యాల జిల్లా స్థానిక ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో మహిళా సాధికారత విభాగం మరియు సాంస్కృతిక శాఖ ఎన్ఎస్ఎస్ ఎన్సిసిల ఆధ్వర్యంలో నిర్వహించిన జరిగిన ముందస్తు బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి , బతుకమ్మ గూర్చి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు .మన సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ అద్దం పడుతుంది ,నేటి యువత బతుకమ్మను గూర్చి తెలుసుకోవాలి, బతుకమ్మ లో ఉపయోగించే పూలను అందంగా పేర్చినట్టుగా కష్టపడి ప్రతి విద్యార్థి తన జీవితాన్ని అందంగా నిర్మించుకోవాలని జగిత్యాల జిల్లా జడ్జి జస్టిస్ నీలిమ తెలిపారు. నేటి యువత మన సంస్కృతి సంప్రదాయాల పట్ల లోతైన అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా సోషల్ మీడియా సెల్ ఫోన్లు లో ఎక్కువ సమయం వృధా చేయకుండా చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు వెళ్లాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని , వారు గర్వించే విధంగా విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఎదగాలని కోరారు ఈ సందర్భంగా కళాశాలలో ఉన్నటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అరిగెల అశోక్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి బతుకమ్మ తెలంగాణలో జరుపుకునే ఒక విశిష్టమైన పండుగని ఆడబిడ్డకు విలువను గూర్చి తెలుపుతుందని తెలిపారు. బతుకమ్మ వల్ల జీవితం పూలలో ఉన్న రంగుల వలె వికసిస్తుందాన్ని, సంతోష ఆనందాలను అమ్మవారు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కందుకూరి శ్రీనివాస్, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ పి. రాజు, అధ్యాపకులు సురేందర్, సాయి మధుకర్, గోవర్ధన్, రామచంద్రం, రజిత, సుప్రియ, ప్రతిభ, కవిత, స్వప్న, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్యాడెట్లు బోధననేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఫెమి9 ఉమెన్స్ క్లబ్ మిస్, మిసెస్ హైదరాబాద్ పోటీలు

## ముఖ్య అతిథిగా మిస్సెస్ తెలంగాణ 2021 సుధా నాయుడు



సికింద్రాబాద్ సెప్టెంబర్ 30 ( ప్రజామంటలు): ఫెమి9 మిస్ ఆండ్ మిసెస్ హైదరాబాద్ 2024 సీజన్ 9 ఫైనల్స్ పోటీలు రెడ్ హిల్స్ లోని ఎఫ్ టీసీసీఐ భవన్ లో ఫెమి9 వుమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రాండ్ గా జరిగాయి. హైదరాబాద్ కు చెందిన 20 మంది మహిళలు 20 మంది శ్రీమతులు టైటిల్ కోసం పోటీ పడ్డారు. ట్రెడిషన్ రౌండ్, వెస్ట్రన్ రౌండ్ ల వారీగా విజేతలను ఎంపిక చేశారు. మిస్ కేటగిరిలో జ్ఞానేశ్వరీ టైటిల్ ను గెలుచుకోగా, సౌజన్య, లక్ష్మీ ప్రియ లు మొదటి, రెండవ, రన్నర్ అప్ లుగా నిలిచారు. మిస్సెస్ కేటగిరి లో శివాని టైటిల్ ని గెలుచుకోగా, లిఖిత యాదవ్, విజయలక్ష్మీ లు మొదటి, రెండవ రన్నర్ అప్ లుగా గెలిచారు. స్త్రీ ని సంపూర్ణం చేసేది స్వేచ్ఛ మాత్రమే అని నమ్మే మహిళలు ఇందులో పాల్గొన్నారని ఆర్గనైజర్స్ తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ముషన్ మగర్, విజయలక్ష్మీ, అనూష, ధరణి, హేమ వర్మ లు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు రూపారెడ్డి, మిస్సెస్ తెలంగాణ 2021 సుధానాయుడు, మేకప్ ఆర్టిస్ట్ జ్ఞాపిక రెడ్డి లు పాల్గొన్నారు. కార్యక్రమంలో దుస్తులు, ఛాయచిత్రాలకు రాఘవ్ రెడ్డి తన ప్రతిభను కనబరిచారు. కార్యక్రమం ఆద్యంతం హుషారుగా, ఆనందోత్సవాల మధ్య జరిగింది.

# సెప్టెంబర్ -2024 మాసము సర్వసభ్య సమావేశం



జగిత్యాల సెప్టెంబర్ 30 ప్రజా మంటలు పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ అధ్యక్షులు అడువాల జ్యోతి లక్ష్మన్ అధ్యక్షతన సెప్టెంబర్-2024 మాసము కౌన్సిల్ సర్వ సభ్య అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగినది.ఇట్టి సమావేశములో చైర్ పర్సన్ మాట్లాడుతూ..... జగిత్యాల పట్టణములో గతములో కంటే చాల అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలుపుతూ, జగిత్యాల పట్టణములో రాబోవు బతుకమ్మ మరియు దసరా పండుగల సందర్భముగా పట్టణములో బతుకమ్మ ఆడుకునే ప్రదేశాలలో, పట్టణములో వివిధ ఏరియాలలో మొరము పోయుట మరియు వివిధ ఏర్పాటు చేయుటకు మరియు దసరా పండుగలకు వివిధ ఏర్పాట్లు చేయుటకు గాను రూ.31.46 లక్షలు మరియు జగిత్యాల పరిదిలో వీది కుక్కలను నియంత్రించుటకు ఎనిమల్ బర్త్ కంట్రోల్ మరియు యాంటి రేబిస్ ప్రోగ్రాం చేపట్టుటకు గాను రూ.70.00 లక్షలు కేటాయించడము జరిగినది. ఇట్టి సమావేశములో (14) అజెండా అంశములు ప్రవేశ పెట్టగా కౌన్సిల్ ఆమోదము తెలిపినది. పలువురు సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకరాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించడము జరిగినది. ఇట్టి సమావేశములో కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ కమీషనర్ కె. సమ్మయ్య, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ రొడ్డ యాదగిరి, మేనేజర్ ఏ. సాగర్, సానిటరీ ఇన్స్ పెక్టర్ జి. మహేశ్వర్ రెడ్డి, టి.పి.ఓ. కె. శ్రీనివాస్, టి.పి.ఎస్. కె. ప్రవీణ్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు శరణ్ తేజ, అనిల్, జె.ఏ.ఓ. గణేష్, మునిసిపల్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు వివాదం పై సిట్టింగ్ జడ్జి తో విచారణ చేపట్టాలి

## విశ్వహిందూ పరిషత్ డిమాండ్..



జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజా మంటలు) ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదం అపవిత్రం అయిన సంఘటనపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని జగిత్యాల విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. తిరుమల లడ్డు వివాదంపై విచారణ కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనను చేపట్టారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ ఆనంద స్వామీజీ విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనాన్ని తొలగించాలని, సాధు,సంతులు, పీఠాధిపతులతో ధార్మిక పరిషత్తును ఏర్పాటు చేసి దేవాలయాలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అన్యాక్రాంతమైన దేవాలయ భూములను పరిరక్షించాలన్నారు. దేవాదాయ శాఖను రద్దుచేసి, ఆ శాఖలోని అన్యమత ఉద్యోగస్తులను వెంటనే తొలగించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో ప్రసాదాల కల్తీపై విచారణ చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దేశంలోని ప్రతి హిందువు ఐక్యంగా ఉండి దేవాలయ పరిరక్షణకు ఉద్యమం చేపట్టాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు పద్మాకర్, రాజు, సుభాష్, అరుణ్,రాములు ఆర్ఎస్ఎస్ నాయకులు డాక్టర్ భీమనాథుని శంకర్, గోనె భూమయ్య, మురళి, బిజెపి నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి, సిపెల్లి రవీందర్, సుధాకర్,శ్రీనివాస్, పలు ధార్మిక సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ ,జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న

## మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ , జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావ వసంత



జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజా మంటలు) మున్సిపల్ చైర్ పర్సన్ ,జెడ్పి పూర్వ చైర్ పర్సన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ, తెలంగాణా సాంస్కృతిక చిహ్నం .. తొమ్మిది రోజుల పూల సంబరం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ. ఇదో పూల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ.

బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి ఉపయోగించే పూలకు కూడా ఒక విశేషం ఉంది. ఔషధ గుణాలు ఉన్న పువ్వులను బతుకమ్మలు గా పేర్చడం కోసం ఉపయోగిస్తారు. తంగేడు, గునుగు, బంతి, చేమంతి, కట్ల, సంపెంగ, మొల్ల, సీత జడలు, రుద్రాక్ష, పోక బంతి, మల్లె, మందార, మరువం, పారిజాతం, కమలం, తామర, గన్నేరు గుమ్మడి, గులాబీ, పట్టుకుచ్చులు పూలతో చక్కగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ సంబరాలను జరుపుకుంటారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా మహిళలు చక్కగా ముస్తాబై అత్యంత భక్తి శ్రద్ధలతో తయారుచేసిన బతుకమ్మలను తీసుకొని ఆలయాలలో, వీధులలో అందరూ గుంపుగా కూడి సంబరాలు జరుపుకుంటారు. చిన్న, పెద్ద, తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ సంబరాలలో పాలుపంచుకుంటారు. తెలంగాణ సంస్కృతిని, తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈ పండుగ జరుపుకుంటాము అన్నారు .ఈ కార్యక్రమంలో 7 వార్డు కౌన్సిలర్ వల్లెపు రేణుక మొగిలి ,38 వార్డ్ కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్ ,డిగ్రీ కళాశాల , జూనియర్ కళాశాలబోధన బోధ నేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## కోరుట్ల మున్సిపల్ అత్యవసర కౌన్సిల్ సమావేశం

కోరుట్ల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయం సమావేశ మందిరంలో కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగినది. కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశంలో (15) అంశాలను పొందుపరచగా అందులో (15) అంశాలను మెజారిటీ కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపినారు. కానీ అంశం 2 మరియు 14 లను 12 మంది వార్డు సభ్యులు అభ్యంతరం తెలిపినారు.ఇట్టి సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, టి.పి.ఓ ఎ. ప్రవీణ్ కుమార్, జె.ఎ.ఓ వి. శివకుమార్, టి.పి.యస్. రమ్య, ఎ.ఇ. జె. లక్ష్మి %ద% టి. అరుణ్ కుమార్ కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన



గొల్లపల్లి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
గొల్లపెల్లి మండలం విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ గొల్లపెల్లి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి లడ్డు కల్తీ జరగడాన్ని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం యావత్ భారతదేశం లోనే పేరు ప్రఖ్యాతి కాసిన పుణ్యక్షేత్రం యొక్క ప్రసాదంలో కల్తీ జరగడం అభాగ్యకరమని ఇక ముందు ఇలా జరుగుతే ఊరుకునేది లేదని యావత్తు భారత ప్రజలు క్షమించబోరని తెలిపారు.ఇందుకుగాను జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ%శీ% తరలి వెళ్లారు. గొల్లపెల్లి మండల విశ్వహిందూ పరిషత్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోరక్ష్ ప్రముఖ్ ఆడెపు,నరేష్ ,వి.హెచ్.పి మండల అధ్యక్షులు కుంభకార్ అరుణ్, భజరంగ్ దళ్ మండల కన్వీనర్ ఎనగందుల రమేష్, బజరంగ్ దళ్ కో కన్వీనర్ భీమ జలపతి, వి. హెచ్. పి.ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్ యాదవ్,బీజేపీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన సేవలే ఉద్యోగులకు గుర్తింపునిస్తాయి



సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 ( ప్రజామంటలు):
ప్రభుత్వ ఉద్యోగులు తమ ఉద్యోగ సర్వీస్ కాలంలో చేసిన సేవలు, వారి నిబద్దతలే వారికి గుర్తింపునిస్తాయని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజకుమారి అన్నారు. గాంధీ ఆసుపత్రి ఫార్మసి సూపర్ వైజర్ పి. స్వరూపారాణి పదవీ విరమణ కార్యక్రమం గాంధీ అలుమ్ని ఆడిటోరియంలో నిర్వహించారు. ఫార్మసి సూపర్ వైజర్ గా స్వరూపారాణి తన ఉద్యోగ కాలంలో చేసిన సేవలు, పనితీరును పలువురు ప్రశంసించారు. వృత్తి నిబద్ధత కనబరిచే ఉద్యోగులు మిగితా వారికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈసందర్భంగా గాంధీ ఫార్మసి డిపార్ట్ మెంట్ ఉద్యోగ సిబ్బందితో పాటు టీఎన్జీవో నాయకులు స్వరూపారాణిని శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. స్వరూపారాణి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్ఎంవో వన్ డా.శేషాద్రి, ఏడీ ఫ్లోరెన్స్ మెర్లిన్, స్టోర్ మెడికల్ ఆఫీసర్ శాంతారాణి, ఫార్మసి ఇంచార్జీ సుధాకర్రెడ్డి, ఆర్ఎంవో డా.యోగేందర్, టీఎన్జీవో ప్రెసిడెంట్ ప్రభాకర్, భావన, విశ్వనాథ్, ఎస్టాబ్లిష్మెంట్ స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా పోషణ మహోత్సవం

సారంగాపూర్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా సారంగాపూర్ లో జాతీయ పోషణ మాసంలో భాగంగా సెప్టెంబర్ 1 నుండి 30 వరకు స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా సోమవారం సారంగాపూర్ మండలంలోని రెచపెల్లి సెక్టార్ పరిధిలో రెచపెల్లి గ్రామపంచాయతీ ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ శైలజ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మహోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సారంగాపూర్ మండలం ఎమ్మార్వో జమీర్ , ఎంపిడిఓ గంగాధర్ ,డాక్టర్ ప్రభు కిరణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్య అతిథిలు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికై తల్లుల, గర్భిణీ స్త్రీలు , పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాల గురించి తల్లులకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. తీసుకొని వారికి. తగు జాగ్రత్తల గురించి తల్లులకు వివరించారు. అనంతరం సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ సామ్ మామ్ పిల్లలను గుర్తించి వారి ఎత్తు బరువు కొలతలను రక్తహీనత వల్ల జరిగే నష్టాల గురించి వివరించి రక్తహీనతను లేకుండా మనకు అందుబాటులో ఉండే కూరగాయలను ఆకుకూరలు తీసుకున్నట్లయితే రక్తహీనతను నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడిలో ఇచ్చే బాలామృతం , అమృత ఆహారంను పిల్లలకు తినిపించాలి అని అన్నారు. అదేవిధంగా తప్పకుండా అంగన్వాడీలో అందించే సేవలు వినియోగించుని అందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని పిల్లలను ఆట పాటలతో విద్యావంతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. అనంతరం అందరిచే పోషణ మాస ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్ ఏఎన్ఎం,ఆశాలు, అంగన్వాడీ టీచర్లు స్వప్న, జమున, శారద , వినీల, దేశపాల, జమున మహేష్, ఆయాలు, తల్లులు పిల్లలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
జనగామ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న మిగిలిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పాలకుర్తి మండలం, హాట్య తండా, ముస్కోలగూడెంకు చెందిన కె. బుచ్చిరెడ్డి, కె. సోమ నర్సయ్య రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి సర్వే నెంబర్ తప్పుగా పడిన విషయం గురించి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. ఎర్రగొల్లపహాడ్ గ్రామం, జనగామ మండలానికి చెందిన చిర్ర మల్లికాంబ, రెవెన్యూ శాఖకు సంబంధించి తమ సొంత భూమిలో అక్రమంగా వేసిన బోరు బావిని సీజ్ చేయుట గురించి తగిన చర్యలు తీసుకొనుట కోసం దరఖాస్తు చేసియున్నారు. జిల్లాకేంద్రంలోని గణేష్ వీధికి చెందిన కొంగ శ్రీనివాస రావు, నాణ్యత లేని డ్రైనేజీ కట్టడాలను నిలిపి, నాణ్యమైన కట్టడాలను కట్టించుట గురించి ఆర్జీ ద్వారా కోరారు. బొమ్మకూరు గ్రామం, నర్మేట మండలానికి చెందిన గ్రామస్థులు చింతలకుంట చెరువు ఊరికి ఆనుకొని ఉంటది. ఈ చెరువు విస్తీర్ణం పెంచి నీరు నిల్వ ఉండేలా చేయుట, అలాగే బుడంచకుంట చెరువు కబ్జాకు గురి కాకుండా విస్తీర్ణం పెంచుట కోసం వినతిపత్రం అందజేశారు. జీడికల్లు గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన కె. మాధవి, ఇళ్లు నిర్మించుట కొరకు ఆర్థిక సహాయం గురించి అర్జీ చేశారు. ఇలా తదితర సమస్యలపై నేడు (47) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డిఓలు కొమురయ్య, వెంకన్న, డిఆర్డిఓ వసంత, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ , వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులలో లీడర్ షిప్ లక్షణాల కొసం క్లబ్బులు ఎర్పాటు



జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
జనగామ జిల్లా పెంబర్తి ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులలో లీడర్ షిప్ లక్షణాలు పెంపొందించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి డాక్టర్ జి నాగరాణి ఆధ్వర్యంలో ఒక కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన క్లబ్, సాంస్కృతిక కార్యక్రమాల క్లబ్, పర్యావరణ పరిరక్షణ క్లబ్, ప్రహరీ క్లబ్, ఎన్జిసి క్లబ్, క్రీడల క్లబ్, పరిసరాల పరిశుభ్రత క్లబ్, వ్యక్తిగత పరిశుభ్రత క్లబ్, ప్రతీ క్లబ్ కి లీడర్ 1 , లీడర్ 2 చొప్పున ఎంపిక చేశారు. స్కూల్ విద్యార్థులు అందరికి లీడర్ గా స్కూల్ పీపుల్ లీడర్ ను సీక్రెట్ బ్యాలెట్ ఓటింగ్ పద్ధతి లో స్కూల్ విద్యార్థులు అందరూ కలిసి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం ఆర్ వెంకటేశ్వర్లు,కే వెంకటేశ్వర్లు, పి.జె. మృణాళిని, డి. శ్రీనివాసులు, బి. విజయ, ఎం. సుభాష్ ఉమాదేవి హనుమంతరావు బి. జ్యోతి శారద వి. వసంత, ఎన్. వసంత పాల్గొన్నారు.





## సఫాయి మిత్ర సురక్ష సివిర్

కోరుట్ల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా సఫాయిమిత్ర సురక్ష సివిర్ లో భాగంగా పారిశుద్ధ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు వచ్చే పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ. ఇన్సూరెన్స్ స్కీం ల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి,మెడికల్ ఆఫీసర్, హెల్త్ సూపెర్వైసర్ ధనుంజయ్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, ఇతర ఆరోగ్య సిబ్బంది, మరియు మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొనడం జరిగింది.

## కోరుట్లలో బతుకమ్మ సంబరాలు




కోరుట్ల సెప్టెంబర్ 30 ( ప్రజామంటలు):
కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలతో అలరించారు. ఇందులో భాగంగా అందంగా తయారు చేసిన బతుకమ్మలలో ఉత్తమ బతుకమ్మలకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఇన్. సాందీప్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఈ. రాజకుమార్, ఐ.క్యూ.ఎ.సి. కోఆర్డినేటర్ డా. డి. సుఖప్రదాదేవి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

గొల్లపల్లి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): గొల్లపల్లి మండల కేంద్రంలో సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రాంరెడ్డి మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనం సమానత్వం వంటి హక్కులకు భంగం కలిగించకుండా తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు.అలాగే చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, ఆర్ ఐ అనూష, మండల వైద్యాధికారి నరేష్, ఎంఈఓ జమున దేవి, హెడ్ కానిస్టేబుల్ గణేష్, కార్యదర్శి మధు, ఏఎన్ఎం రజిత, ఆశాలు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెవులమద్ది హనుమండ్లు,బోజనపు రమేష్, శ్రీనివాస్, సతీష్,తదితరులు పాల్గొన్నారు.




## ఎసిబి వలలో పశువైద్యాధికారి

నల్గొండ,సెప్టెంబర్ 30 ( ప్రజామంటలు):
నల్గొండ జిల్లాలో అవినీతికి పాల్పడ్డ పశు వైద్యాధికారిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. జిల్లాలోని చింతపల్లిలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్గా పనిచేస్తున్న డాక్టర్ పాల్ జోసెఫ్ గౌతం సోమవారం రూ. 6 వేల లంచం తీసుకుంటుండడగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. మండలానికి చెందిన ఇద్దరు పశు యజమానులు తమ పశువులకు హెల్త్ వాల్యూయేషన్ సర్టిఫికెట్ కోసం చింతపల్లి వైద్యుడిని సంప్రదించారు. సదరు వైద్యుడు డబ్బులు డిమాండ్ చేయడంతో వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సోమవారం ఉదయం కార్యాలయంలో అసిస్టెంట్ సర్జన్ లంచం తీసుకుంటుండడగా పట్టుకున్నారు. వైద్యుడిని అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎవరైనా అవినీతికి పాల్పడితే 1064 అనే టోల్ఫ్రీ నంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# దెబ్బతిన్న సిసి రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయించాలి

జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
జనగామ మున్సిపల్ సర్వసభ సమావేశం చైర్మన్ పోకల జమున అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. తొలుత కౌన్సిలర్ రాంచందర్ మాట్లాడుతూ కుక్కల బెడద ఎక్కువగా ఉందని, డబ్బు కేటాయిస్తే కుక్కలను పట్టడం లేదని వెంటనే కుక్కల బెడద లేకుంటే చేయాలన్నారు. బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ మిషన్ భగీరథ కింద వాటర్ కోసం తవ్విన పైపు లైన్ పని పూర్తి తర్వాత ప్యాచ్ వర్కు చేయకపోవడం వల్ల సిసి రోడ్లు దెబ్బతిన్నాయని వెంటనే వాటిని మరమ్మతు చేయించాలని, ఆర్ టి సి పక్షాన పాల్గొన్న ప్రతినిదితో మాట్లాడుతూ దసరా దీపావళి సందర్భంగా ప్రయాణికుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ వరకు లోకల్ బస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో సాంక్షన్ అయిన అభివృద్ధి పనులు కాంట్రాక్టర్ పని చేయడం లేదని వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించాలని అన్నారు. కౌన్సిలర్ పేర్ని స్వరూప మాట్లాడుతూ ఎజెండా అంశాలలో ఇష్టం ఉన్నవారు ఇష్టం వచ్చినట్టు పెడుతున్నారని నేను గతంలో ఎన్నోసార్లు అభివృద్ధి పనులు అడిగిన పెట్టడం లేదని అన్నారు. కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి మాట్లాడుతూ వార్డులో అండర్ పాస్ పనుల విషయంలో ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుందని, గతంలో చాలా సార్లు చెప్పి నిరసన తెలిపిన కూడా పనులు పూర్తిస్థాయిలో కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే శానిటేషన్ పనులు సరిగా కావడంలేదని అన్నారు.కౌన్సిలర్ సుధా మాట్లాడుతూ నా వార్డులో పని చేసే లేబర్ని కలెక్టర్ ఆఫీస్ కు మళ్ళించడం వల్ల నా వార్డులో శానిటేషన్ పనులు కావడం లేదని, ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని వెంటనే తిరిగి సిబ్బందిని నియమించాలని అన్నారు. కౌన్సిలర్ ఉడుగుల శ్రీలత మాట్లాడుతూ వార్డులో స్లమ్ ఏరియా ఎక్కువగా ఉంది వాటర్ ప్రాబ్లం ఎక్కువగా ఉంది కాబట్టి మినీ ట్యాంక్ ఏర్పాటు చేయాలని గతంలో కోరిన సాంక్షన్ అయిన ఇప్పటివరకు పనులు ప్రారంభం రాలేదని వెంటనే ప్రారంభించాలని అన్నారు. కౌన్సిలర్ మల్లేష్ మాట్లాడుతూ జవాన్ల విషయంలో సెక్షన్ కి సంబంధం లేని వారిని అనుభవం లేని వారిని జవాన్ గా నియమించడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు.కౌన్సిలర్ కర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఎజెండా పంపిన తర్వాత టేబుల్ ఏజెండాలు చాలా పంపడం



ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈ సందర్భంగా ఎజెండాలోని 24 అంశాలు 14 టేబుల్ ఎజెండాలో ఒకటి మినహా అన్ని ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మున్సిపల్ ఇంజనీర్ మహిపాల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మేనేజర్ రాములు సానిటరీ ఇన్స్పెక్టర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ డాక్టర్ యమసని రాధా కిషన్ జిల్లా వెటర్నరీ జనగామ జిల్లా కేంద్రానికి కొత్తగా విచ్చేసిన సందర్భంగా స్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా తొలి అధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్ర గుప్త, మాజీ ఉపాధ్యక్షులు గజ్జల శ్రీశైలం, మాజీ కార్యదర్శి గౌరిశెట్టి బాలలింగం, వంశీ లక్ష్మణ్, అభిషేక్, లఖాన్ తదిరులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుకగా నిలుస్తా! ఎమ్మెల్సీ కోదండరాం

### కరీంనగర్లో ఎమ్మెల్సీ కోదండరాం సార్ కు ఘన సన్మానం




కరీంనగర్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
తనంగా ఎమ్మెల్సీ గా నియామకమై కరీంనగర్ కు తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం కు ఘనంగా పౌర సన్మానం జరిగింది. సోమవారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా, విద్యార్థి, ఉద్యోగ,ఉపధ్యాయ సంఘాల నాయకులు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే ప్రజాస్వామిక వాతావరణం నెలకొంటుందని, తాను ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తప్పిదాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు సమర్పించారు. జర్నలిస్టులు పెండింగ్ లో వున్న తమ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధిపతి నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంగం నరహరి జగ్గారెడ్డి, గోపాల్ రెడ్డి, టి జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, తెలంగాణ జన సమితి నాయకులు బి.వెంకటమల్లయ్య, మార్వాడీ సుదర్శన్, రమణారెడ్డి, తెలంగాణ ఉద్యోగుల సంఘం ఫయాజ్, జునేద్, సయీద్,కోటేశ్వర్, సదానంద్, తెలంగాణ జన సమితి నాయకులు అరికిల్ల స్రవంతి, మోరె గణేశ్, కర్రె సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీఎఫ్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవ ప్రాజెక్ట్ సిరిసిల్ల లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, మెడికల్ క్యాంప్

సికింద్రాబాద్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):



తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్ (టీడీఎఫ్) ఆధ్వర్యంలో సిరిసిల్ల, కేసీఆర్ నగర్లో ఉచిత క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం సికింద్రాబాద్ లో మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్, జనరల్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్వస్థవ క్యాన్సర్ కేర్ ఎన్జీవో, ఎంఎన్జె క్యాన్సర్ కేర్ ఇన్స్టిట్యూట్, సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ వైద్య విభాగం సహకారంతో నిర్వహించారు. డా. చేతుర్వేది క్యాన్సర్ అవగాహన సదస్సులో పాల్గొని క్యాన్సర్ ఎలా వస్తుందో, దాన్ని ఎలా నిరోధించవచ్చో, గుర్తించవచ్చో, చికిత్స చేయవచ్చో ప్రజలకు వివరించారు. టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. టీడీఎఫ్ ఆరోగ్య సేవ ప్రాజెక్టుపై దృష్టి సారిస్తూ, తెలంగాణను ఆరోగ్యకరమైన రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. క్యాన్సర్ మరణాలకు రెండవ ప్రధాన కారణమని, 40% కంటే ఎక్కువ క్యాన్సర్ మరణాలు మార్పుచేయగల కారణాల కారణంగా జరుగుతున్నాయని, ధూమపానం, మద్యం, అసమతుల ఆహారం కారణాలు కావచ్చని పేర్కొన్నారు. క్యాన్సర్ ముందస్తుగా గుర్తించడం, చికిత్స తీసుకోవడం వలన ప్రాణాలను కాపాడవచ్చని సూచించారు. టిడిఎఫ్ మహిళల ఛైర్పర్సన్ తిమ్మయ్యగారి వాణి మాట్లాడుతూ, క్యాన్సర్ నివారణలో మహిళల పాత్ర ముఖ్యమని, ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. సిరిసిల్ల డీఎంహెచ్వో డా. వసంత్ రావు, టీడీఎఫ్, స్వస్థవ క్యాన్సర్ కేర్, ఎంఎన్జె వారి కృషిని ప్రశంసిస్తూ, క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్, ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ముఖ్య అతిథి కేకే మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సాధనలో టిడిఎఫ్ పాత్రను గుర్తు చేస్తూ, తెలంగాణ అభివృద్ధికి టీడీఎఫ్ ఎన్నారైల కృషిని ప్రశంసించారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడిగా నియామకపత్రం అందుకున్న డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్

జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. హైదరాబాదులోని చింతల్ బస్తి ఖైరతాబాద్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సంఘ భవనంలో జనగామ జిల్లా అధ్యక్షుడిగా 2024-26 సంవత్సరానికి గాను ఎన్నికైన డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ను రాష్ట్ర అధ్యక్షుడు సత్కరించి నియామక పత్రాన్ని అందజేసి విధి విధాన విధానాలను గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదును ఈతోదికంగా పెంచి మంచి మంచి సేవా కార్యక్రమాలను విస్తృతపరచాలని జనగామకు ఒక మోడల్ అధ్యక్షుడిగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఎన్నికైన డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ మన్నలను పొంద గలననే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆగిరి వెంకటేష్, జనగామ పట్టణ ప్రముఖులు పజ్జురి గోపయ్య, గట్టు వెంకటేశ్వర్లు, బెజుగాం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీలో కొడిమ్యాల ప్రథమ స్థానం

కొడిమ్యాల సెప్టెంబరు 30 (ప్రజామంటలు ):
జగిత్యాలలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 కబడ్డి పోటీలలో కొడిమ్యాల ప్రథమ స్థానం నిలిచింది. హెూరా హెూరీ గా సాగిన మ్యాచ్ లో రాయికల్ జట్టు పై గెలుపొందింది. శనివారం సాయంత్రం జరిగిన మ్యాచ్ లలో విజేత కొడిమ్యాల కబడ్డీ జట్టు కు జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్ కుమార్ షీల్డ్ లను అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ జిఎఫ్ కార్యదర్శి లక్ష్మీరాం నాయక్, కొడిమ్యాల మండల ఎస్ జిఎఫ్ ఛైర్మెన్ రాజ మల్లయ్య, తిర్మలాపూర్ సోషల్ ఉపాద్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, పిడి లు బీరయ్య, అనూప్ రెడ్డీ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి లో నాయబ్ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యుడు అంకం భూమయ్య

గొల్లపల్లి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):




గొల్లపల్లి మండల కేంద్రంలో కొన్నేళ్ల క్రితం స్థానికంగా నిర్మించిన ముస్కు శ్యామ్ సుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ కు అనుమతులు ఇచ్చే ముందు పంచాయతీరాజ్ నిబంధనల మేరకు కొంత ల్యాండ్ గొల్లపల్లి గ్రామ పంచాయతీకి సర్వే నెంబర్ తో సహా రిజిస్ట్రేషన్ చేయగా అట్టి సర్వే నెంబర్ తో సహా స్థలంలో హద్దులు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని గొల్లపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. గతంలో పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని గొల్లపల్లి గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

# రెండో విడత దళిత బంధు రాని బాదితుల సమావేశం



ఇల్లందకుంట సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
ఇల్లందకుంట మండలంలోని రెండో విడత రాని దళిత బంధు కోసం ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రన్న మాదిగ మాట్లాడుతూ.... హర్హులైన వారికి వేంటనే రెండో విడత దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి ఇంజమురి వెంకటస్వామి మాదిగ, సీనియర్ మాజీ అధ్యక్షులు రేణిగుంట్ల సాగర్ మాదిగ, సీనియర్ నాయకులు మోతే మహేంద్ర మాదిగ, సీనియర్ నాయకులు గణపతి మాయ, వీణవంక మండల్ అధ్యక్షులు పర్లపల్లి తిరుపతి మాదిగ, రామంచ రాకేష్ మాదిగ, రేష్ మాదిగ, రక్షిత్ మాదిగ పాల్గొని ఇట్టి సమావేశాన్ని విజయవంతం చేసిన ఇల్లందకుంట మండలంలోని అన్ని గ్రామాల దళిత మహిళలకు, అక్కలకు, అన్నలకు పేరుపేరునా మహాజన సోషలిస్ట్ పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షులు మేకల యాదగిరి మాదిగ ధన్యవాదాలు తెలిపారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని హెల్త్ క్యాంప్

జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని 15 రోజులపాటు జరిగే సేవ పక్షం ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో బానపురం కాలనీలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ముఖ్య అతిథులు ఎక్స్ ఎమ్మెల్యే, భాజపా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి పాల్గొనగా వైద్య బృందం, డా. శశిధర్ గుప్తా, డా. లవ కుమార్ రెడ్డి, డా. బిక్షపతి, డా. కనకరాజు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ గుజ్జుల నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి సేవాపక్షం జిల్లా కో కన్వీనర్ గణపురం కార్తీక్ పట్టణ అధ్యక్షులు బొమ్మ కంటి అనిల్ జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్ కాసుల శ్రీనివాస్ నర్మెట భాజాప మండల అధ్యక్షులు రంగు మురళి, సూరోజు హరిప్రసాద్, బూడిద రవి, బూతు అధ్యక్షురాలు నీలిమ పాల్గొన్నారు.





## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్

వేలేర్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
వేలేరు మండల కేంద్రానికి చెందిన సూత్రపు కనుకయ్య గారు ప్రమాదవశత్తు గాయపడగా చికిత్స పొందుతు నిన్నటి రోజున మరణించగా విషయం తెలుసుకున్న వేలేరు మండల మాజీ సర్పంచ్ విజయపూరి మల్లికార్జున్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళ్లు అర్పించడం జరిగింది. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో వారి వెంట సమన్వయ కమిటీ సభ్యులు మురావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ 7వ వార్డు సభ్యులు అత్తెన రాజేందర్, పిండి బిక్షపతి, అత్తెన గట్టయ్య, సంపత్, డబ్బుట శ్రీను, వెంకన్న, రాజయ్య, కుల పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బుట్రెడ్డి రాజా రవీందర్ రెడ్డి పదవీ విరమణ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు వితరణ



జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
జనగామ మండలం గానుగు పహాడ్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న బుట్రెడ్డి రాజా రవీందర్ రెడ్డి తన పదవీ విరమణ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ శ్రీమతి బబ్బూరి విజయ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ శ్రీమతి బబ్బూరి విజయ, ప్రధానోపాధ్యాయులు రాజా రవీందర్ రెడ్డి పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. పదవి విరమణ పొందినప్పటికీ ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల అభివృద్ధికి మీవంతు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శ్రీమతి పద్మజ, బాల్నే రాములు ఉప్పుగల శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోటె చిరంజీవి కి గౌరవ డాక్టరేట్





హుజురాబాద్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, గాయకుడి గా మరియు కాలమిస్ట్ గా రాణిస్తూ, ప్రార్థించే పెదవులకన్నా, సేవ చేసే చేతులు మిన్న అనేటువంటి దృక్కోణంతో గత 20 సంవత్సరాల నుండి అనేక స్వచ్ఛంద సంస్థల్లో పనిచేస్తూ 2017 లో మదర్ ఫౌండేషన్ స్థాపించిన, మదర్ ఫౌండేషన్ చైర్మన్ మోటె చిరంజీవి ఆధ్వర్యంలో అలాగే మదర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ, ప్రభుత్వేతర అధ్యాపకులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు, సామాజికవేత్తలకు, స్వచ్ఛంద సంస్థ సేవాప్రతినిధులకు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచినటువంటి వారికి, పలు అవార్డులు ఇస్తూ, సన్మానం చేస్తూ, తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారు మ్మెటె చిరంజీవి. విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. సుమారుగా పది వరకు డాక్యుమెంటరీలను పొందుపరిచాడు .అన్నదాతకు ఆసరా, ఒత్తిడి లేని విద్యా, ఆత్మహత్యల నివారణకు యువతా మేలుకో వంటి డాక్యుమెంటరీలు ఎంతో గుర్తింపును ఇచ్చాయి.ఇవే కాకుండా ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వివిధ రంగాలకు చెందినటువంటి కళాకారులకు, ప్రతిభ కనబరచిఅటువంటి వారికి, పలు రకాల అవార్డులు ఇస్తూ, షీల్డు, శాలువా ప్రశంసాపత్రాలతో మంత్రులతో ప్రభుత్వ అధికారులు గా ఉన్నత హోదాలో ఉన్నటువంటి వారితో సన్మానిస్తున్నారు.మదర్ ఫౌండేషన్ ద్వారా కొన్ని వందల సంఖ్యలో ఉచిత మెగా వైద్య శిభిరాలు, రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులచే అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి వివిధ రకాల అవార్డులతో సత్కరించారు. కరోనా కష్టకాలంలో కూడా నూటాయాభై మంది వలస కూలీలకు నలభై అయిదు రోజుల పాటు భోజన వసతి మరియు వారు ఉండేందుకు వసతిని కూడా ఏర్పాటు చేశాడు. ఎనభై వేల మాస్కులను గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు, పరీక్షలు రాసే విద్యార్థులకు,విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నటువంటి అధ్యాపకులకు అందజేయడం జరిగింది. ఈ విధంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి మోటె చిరంజీవి సాధారణ ప్రయివేటు అధ్యాపకుడు తనకు వచ్చిన జీతంలో కొంత భాగాన్ని ఖర్చుచేస్తూ ఈ విధంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కరోనా కష్టకాలంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, నర్సులకు, డాక్టర్లకు, ఆశా వర్కర్లకు, పోలీసు సిబ్బందికి సైతం,జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నూట యాభై దికి ఫ్రంట్లైన్ వారియర్స్ ను గుర్తించి వారికి ఉత్తమ సేవా పురస్కార అవార్డుతో సన్మానించారు. రెడ్డి మాజీ స్పీకర్ మధుసూదనాచారి వంటి వారితో ఘనంగా సన్మానించడం జరిగింది. ఒక మనిషిలో ఒక ఉద్యమకారుని చూడొచ్చు, ఒక కళాకారుని చూడొచ్చు, ఒక వ్యాఖ్యాతను చూడొచ్చు, ఒక అధ్యాపకుడిని చూడొచ్చు, ఒక గాయకున్ని చూడొచ్చు , ఒక విశ్లేషకుల్ని చూడొచ్చు కానీ మ్మెటె చిరంజీవి అన్నీ కలగలిపిన ఒక మహోన్నత వ్యక్తిగా, బహుముఖ ప్రజ్ఞాశాలి గా, అనేకమందికి సేవ చేస్తూ సేవాతత్పరుడిగా తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. అంతేకాకుండా సమాజహిత రచనలు చేయాలనే దృక్పథంతో అనేక సంపాదకీయ రచనలు చేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు ప్రతిబింబించే బతుకమ్మ పండుగ ఆవశ్యకతను బతుకమ్మ పండుగ సందర్భంగా విడియ్మె పాటలను రూపొందించారు. అంతేకాక చిరంజీవి సేవను గుర్తించిన పలు స్వచ్ఛంద సంస్థలు పలు అవార్డులను ఇవ్వడం జరిగింది. పద్ధెనిమిది వరకు ఇంటర్నేషనల్ అవార్డులు, డెబ్బై వరకు జాతీయ అవార్డులు, వందకు పైగా రాష్ట్ర స్థాయి అవార్డులు పొందారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ,బాబూ జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిబా పూలే, మదర్ సేవారత్న, ఉత్తమ సేవా పురస్కార్, కళారత్న, కాళోజీ అవార్డు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ అవార్డ్ మరియు వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్, వండర్ బుక్ అఫ్ రికార్డ్, తెలుగు బుక్ అఫ్ రికార్డు వంటివి అనేకం పొందడం జరిగింది. గిన్నీస్ బుక్ అఫ్ రికార్డు కోసం 1000 మందితో ఇంటర్నేషనల్ లంబాడీ డాన్స్ ఫెస్టివల్ ను మ్నెట్ట మ్నొదటి సారిగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇవేకాకుండ సుద్దాల అశోక్ తేజ,అర్ పి పట్నాయక్ ,జేడి లక్ష్మినారాయణ,మాజీ గవర్నర్ రోషయ్య వంటి ప్రముఖుల చేతుల మ్షిదుగా ఎన్నో అవార్డులు అందుకున్నారు.ఇంతటి అకుంటిత దీక్షతో పనిచేస్తు తనకు రేడియో స్టేషన్ లో వచ్చిన జీతంతో అనేక సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. సమాజ హితం కోసం పని చేస్తున్నటువంటి సామాజికవేత్తకు హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ లో నిర్వహించిన కార్యక్రమంలో స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ (యూ ఎస్ ఎ ) వారు మదర్ ఫౌండేషన్ చైర్మన్ మోటె చిరంజీవిని గౌరవ డాక్టరేట్ తో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డును స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ ముఖ్య సలహాదారులు గూడూరు చెన్నారెడ్డి, స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ రమేష్ చేతులమీదుగా తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న అవార్డు గ్రహీత మోటార్ చిరంజీవి మాట్లాడుతూ ఈ డాక్టరేట్ అవార్డు నాలో బాధ్యతను పెంచిందని, మునుముందు మరిన్ని ఉన్నత సేవా కార్యక్రమాలు చేసేందుకు స్ఫూర్తినింపిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రుద్రమదేవి, కన్నడ నటుడు అశోక్, షేక్ హుస్సేన్, పర్వీన్, నాగ స్వామి తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన సామూహిక శ్రద్ధకర్మలు, యజ్ఞం

జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
అఖిల విశ్వగాయత్రి పరివార్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి స్థానిక గుట్ట రాజేశ్వర స్వామి ఆలయ సమీపంలో గల గాయత్రి భవన్ జరుగుతున్న సామూహిక శ్రాద్ధ కర్మలు, యజ్ఞం ను తాళ్ల లక్ష్మీరాజం పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమురవేల్లి లక్ష్మీనారాయణ, కనపర్తి నాగాభూషణం, కళాశ్రీ గుండేటి రాజు, తుమ్మనపెల్లి శ్రీనివాస్, కొమురవేల్లి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన మెట్ పల్లి కరాటే విద్యార్థులు



మెట్ పల్లి సెప్టెంబర్ 30 (ప్రజా మంటలు)
ఆదివారం రోజున తిరుమల గార్డెన్ నిర్మల్ జిల్లా లో స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు తేజెందర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చుక్క ధర్మరాజు మెమోరియల్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీలలో జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆర్గనైజేషన్ నుండి 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో మెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన ఎనిమిది మంది కరాటే విద్యార్థులు కటాస్ మరియు స్పైరింగ్ విభాగంలో ప్రథమ స్థానంలో బి.రేవంత్, సిహెచ్ .హమ్సిక, ద్వితీయ స్థానంలో బి.విద్వాన్, ఎం.హరిచరణ్ , ఎం.హితేశ్ , ఎస్పీ.సమృద్, బి. రేవంత్,తృతీయ స్థానంలో జి . శ్రీనిత్య,జి.చిన్మయి లు కాంస్య పథకాలు గెలుపొందారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ గారి చేతులమీదుగా విద్యార్థులకు పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేసారు. వివిధ రాష్ట్రాల నుండి 1200 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారని కరాటే శిక్షకులు మాస్టర్ వంశి నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణా ప్రదాన శిక్షకులు రాపోలు సుదర్శన్ గారు, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ తేజెందర్ సింగ్ బాటియ, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కరాటే శిక్షకులు వంశీ నాయుడు, కరాటే మాస్టర్లు నవీన్, విశ్వతేజ, హర్షవర్ధన్, కరాటే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో రోడ్డు ప్రమాదం



జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
జనగామ జిల్లాలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఉదయం బెంగళూరు నుంచి వరంగల్ కు ఓ ప్రైవేట్ సంస్థకు చెందిన ప్రైవేట్ లగ్జరీ బస్ వెళు ్తండగా బస్ టైర్ పేలడంతో అదుపుతప్పి పడిపోయింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న వారిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, 23 మందికి స్వల్ప గాయాలయ్యాయి. బస్ రన్నింగ్ లో టైర్ పేలడంతోనే అదుపుతప్పి బోల్తా పడినట్లు సమాచారం. క్షతగాత్రులను జనగామ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హైదరాబాద్ %-% భూపాలపట్నం జాతీయ రహదారిపై ప్రమాదం సంభవించడంతో సుమారు కిలోమీటర్ మేర భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్ లో ఇరుక్కుపోయిన ఒకరిని జేసీబీ సహాయంతో బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు.

## ప్రజావాణి సమస్యలను స్వతర పరిష్కార మార్గం చూపాలి

**ప్రజావాణి ఫిర్యాదులు:47**

**జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు**




జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను స్వతర పరిష్కార మార్గం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీవోల తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడం తో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 47 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, ఆర్డిఒలు మధు సుధన్, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోండి

## ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోండి : ప్రిన్సిపల్ లచ్చయ్య

జమ్మికుంట సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ పాఠశాలలో ఆదివారం గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి జలీల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కరాటే గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు హన్సి పొన్నం వెంకటేశం పర్యవేక్షణలో టెస్టులకు సంబంధించిన విన్యాసాలు జరగగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎల్లో, అరేంజ్, గ్రీన్, బ్లూ బెల్టులను, సర్టిఫికెట్లను అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.... కరాటే మాస్టర్ జలీల్ గత కొంతకాలంగా ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థిని, విద్యార్థులకు పెంపొందించడానికి, చదువుతోపాటు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు చేసుకునే విధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ పోటీలలో విద్యార్థులుగా తయారు చేస్తున్న మాస్టర్ ని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దశలో పయనించాలని స్మార్ట్ ఫోన్ అనే మహమ్మారి కి అలవాటు అయి సమయాన్ని వృధా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. నిరుపేదలైనటువంటి తల్లిదండ్రుల కలలను సాకారం అయ్యే విధంగా సత్ప్రవర్తనలో కూడిన చదువును చదివి పేదరికాన్ని నిర్మూలించాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చేసిన అద్భుతమైన విన్యాసాలకు అతిథులు ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం గ్రాండ్ కరాటే మాస్టర్ వెంకటేశం, మాస్టర్ ఎండి జలీల్ ను పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా అసోసియేషన్ కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక, టౌన్ ఎస్సై మహమ్మద్ యూనిస్ అలీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల ప్రిన్సిపల్ లచ్చయ్య, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ముప్పై వ వార్డు కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఖాలిద్. హుస్సేన్, గోపాల్ రావు, వెంగళరావు న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ బి రాజ్ కుమార్, పాత్రికేయులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ మారథాన్ ను విజయవంతం చేయండి






హుజురాబాద్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు):
అక్టోబర్ 2 జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని సాహితీ ఫౌండేషన్ (ఎన్జిఓ) చైర్మన్ శ్రీ రాముల కుమార్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకుష్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ ర్యాలీ ని చేపట్టనున్నట్లు కోఆర్డినేటర్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ప్రధానమైన సమస్య మాదకద్రవ్యాల బారిన పడి యువత చెడిపోతున్నారని, బంగారు లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని సమాజంలో దేనికి ఉపయోగపడని వ్యక్తులుగా తయారవుతున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాన్ టీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా మన హుజురాబాద్ పట్టణంలో అవేర్నెస్ ర్యాలీ వ్యవసాయ మార్కెట్ దగ్గర నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా పాత ఎల్ఐసి బిల్డింగ్ వరకు బుధవారం ఉదయం 7గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నట్లుతెలిపారు. ఈ కార్య%-%నికి మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు, పత్రిక మిత్రులు పాల్గొని యువతను చెడు వ్యసనాలకు లోను కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని విజ్ఞప్తి చేశారు.

DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com